


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ప్రతిష్ఠాత్మకంగా సుపరిపాలనలో తొలి అడుగు

- 18 రోజుల్లో 50 లక్షల ఇళ్లకు టీడీపీ నేతలు
- లోకేష్ పర్యవేక్షణలో ప్రతి ఇంటిని టచ్ చేసేలా ప్రణాళిక
- కార్యక్రమంపై ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డ్ ద్వారా నివేదికలు

9

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

- జీవనశైలినుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం
- ప్లాస్టిక్ అతి వినియోగం.. క్యాన్సర్ కారకం
- అక్టోబర్‌లోగా రాష్ట్రంలో పేరుకున్న చెత్త తొలగింపు
- నేర రాజకీయులు.. ప్రజలకు అవసరమా?
- ఇంట్లో చెత్తను ఊడ్చినట్టే.. నేరస్తులనూ ఊడ్చేయండి
- తిరుపతి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సభలో సీఎం చంద్రబాబు
- రేణిగుంటలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రం పరిశీలన
- తిరుపతిలో కపిలేశ్వరస్వామిని దర్శించుకున్న చంద్రబాబు
- సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలు శుభ్రం చేసిన వైనం

2





తిరుపతిలో కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామీజీని కలిసి ఆశీస్సులు తీసుకున్న సీఎం చంద్రబాబు



తిరుపతిలో కపిలేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం చంద్రబాబుకు ఆలయ అర్చకులు ఆశీర్వచనమిచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# సీఏలు..ఆర్థికవృద్ధి చోదకులు



- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసీఏఐ
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి
- పెట్టుబడుల కోసం ఇతర రాష్ట్రాలతో పోటీపడతాం
- క్వాంటమ్ కంప్యూటర్‌తో మారనున్న అమరావతి దశ
- 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఐసీఏఐ స్ఫూర్తి మెగా కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

5

## ఏపీతో మా ప్రయాణం ఇప్పుడే మొదలైంది

- మంత్రి లోకేష్ పోస్ట్‌కు ఆనంద్ మహీంద్రా స్పందన

## ధన్యవాదాలు.. మనం కలిసి పనిచేద్దాం

- ఆనంద్ మహీంద్రా ట్వీట్‌కు బదులిచ్చిన మంత్రి లోకేష్

4

## సాగరతీరంలో తలసేమియా రన్



విశాఖ సాగర తీరంలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం రాత్రి తలసేమియా రన్ నిర్వహించారు. ఈ రన్‌లో యువతీ యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తలసేమియా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఈ రన్‌ను నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రముఖ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కరణం మల్లీశ్వరి పాల్గొని పలువురు క్రీడాకారులను సత్కరించారు.

# ఎక్లాట్ రాక విజయవాడకు గర్వకారణం

- మెడికల్ కోడింగ్‌లో అపార అనుభవం, నైపుణ్యం కంపెనీ సొంతం
- ఏపీలో నగరాలన్నీ డిజిటల్ గ్రోత్ ఇంజన్లుగా ఎదగాలి
- చంద్రబాబు బ్రాండ్ వల్లే రాష్ట్రానికి కంపెనీలు
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- గన్నవరం మేధా హైటెక్ సిటీలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ నూతన కార్యాతలయాన్ని ప్రారంభించిన మంత్రి
- ప్రస్తుతం 300, ఏడాదిలోగా మరో వెయ్యి ఉద్యోగాలు కల్పించనున్న సంస్థ

6



# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర



- జీవనశైలినుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం
- ప్లాస్టిక్ అతి వినియోగం.. క్యాన్సర్ కారకం
- అక్టోబర్‌లోగా రాష్ట్రంలో పేరుకున్న చెత్త తొలగింపు
- నేర రాజకీయులు.. ప్రజలకు అవసరమా?
- ఇంట్లో చెత్తను ఊడ్చినట్టే.. నేరస్తులనూ ఊడ్చేయండి
- తిరుపతి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సభలో సీఎం చంద్రబాబు
- రేణిగుంటలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రం పరిశీలన
- తిరుపతిలో కపిలేశ్వరస్వామిని దర్శించుకున్న చంద్రబాబు
- సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలు శుభ్రం చేసిన వైనం

తిరుపతి (చైతన్య రథం): పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ ఎక్కువగా వినియోగిస్తే.. ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాద ముందని హెచ్చరించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. ముందుగా రేణిగుంట సమీపంలోని తూకివాకంలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. తర్వాత తిరుపతికి చేరుకుని కపిలేశ్వరస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పారిశుధ్య సిబ్బం దితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగమవ్వండి

"యువత ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉంది. యువతే దేశానికి సంపద. ప్రపంచంలో ఎక్కడ చూసినా నూటికి 30శాతం మనవారే ఉన్నారు. పిల్లల్ని చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను కూడా తిరుపతిలోనే చదువుకున్నాను. తర్వాత ఎమ్మెల్యే అయ్యాను. అంచెలంచెలుగా ఎదిగి 4వసారి ముఖ్య మంత్రి అయ్యానంటే ఏడుకొండల స్వామి ఆశీస్సులే కారణం. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలి. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటాము. చెట్లు విరివిగా నాటండి" అని సీఎం పిలుపునిచ్చారు.

## అవార్డులు పారిశుధ్య కార్మికుల కృషితోనే..

"జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి ఐదు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం సంతోషాన్నిస్తోంది. స్వచ్ఛ్ సూపర్ లీగ్ 2024-25కు తిరుపతి, గుంటూరు, విజయవాడకు గుర్తింపు దక్కింది.ఇందులో విజయవాడ దేశంలోనే 4వ స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. అలాగే గార్బేజ్ ఫ్రీ సిటీల్లో విజయవాడ 7వ స్థానంలో నిలిచింది. 'సఫాయి మిత్ర సురక్ష షివిర్' కేటగిరీలో విశాఖపట్నానికి మొదటి ర్యాంక్ వచ్చింది. ప్రామిసింగ్ 'స్వచ్ఛ షెహర్'గా రాజమండ్రికి గుర్తింపు దక్కింది. ఈ అవార్డులు రావడానికి కారణమైన పారిశుధ్య కార్మికులు,మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు, ప్రజలు అందరికీ నా అభినందనలు తెలియ జేస్తున్నాను. మీరే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్‌ను నిర్మూలించాలనే థీమ్‌తో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

## ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు

'పర్యావరణానికి ప్లాస్టిక్ అతిపెద్ద భూతంగా తయారైంది. ఈ భూతానికి ఎవరూ బలికాకూడదు. ఉదయం పళ్లు తోముకునే బ్రష్‌నుంచి ఆహారం తినే ప్లేట్ వరకు అన్నింటా ప్లాస్టిక్ ఉంది. రోజూ వాడి పడేసే బాటిళ్లు, కప్పులు, కవర్లు ప్రమాదకరమైనవి. ఇవి నీటిని, నేలను కలుషితం చేస్తున్నాయి. క్యాన్సర్ రావడానికి ప్లాస్టిక్ కారణం. భూమిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువై వర్షం నీరు భూమిలోకి ఇంకదు. మొక్కలు మొలకెత్తవు. నీటి మూలాలు మూసుకుపోతాయి. భూగర్భ జలాలు పడి పోతాయి. ప్లాస్టిక్ వినియోగం పెరిగే కొద్దీ పర్యావర ణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోజూ తినే ఆహారం, నీటిలో మనకు తెలియకుండానే మైక్రో ప్లాస్టిక్స్ కలిసిపోతోంది' అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

## విషవాయులతో శ్వాస సంబంధిత వ్యాధులు

ప్లాస్టిక్ తయారీ సమయంలోనూ, వాటిని కాల్చినప్పుడు వెలువడే విషవాయువులు శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తున్నాయి. క్యాన్సర్‌వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువులకు శాపంగా మారాయి. జలచరాల మనుగడకు ముప్పుగా మారుతోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువున్న ప్లాస్టిక్ బాగ్స్, వాడి వదిలే కప్పులు, ప్లేట్ల వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలి. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు, మెటల్ స్ట్రాలు, కంపోస్టబుల్ ప్లేట్లు వాడకాన్ని ప్రోత్సహించాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

## ఆగస్టు15నాటికి ప్లాస్టిక్‌రహితంగా రాష్ట్ర సచివాలయం

'ఆగస్టు 15నాటికి రాష్ట్ర సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్టోబర్ 2కల్లా అన్నిమున్సిపల్ కార్పొరేషన్లు, డిసెంబర్ నాటికి రాష్ట్రమంతా దీన్ని అమలు చేస్తాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిషేధించాం. స్వయం సహాయ సంఘాల ద్వారా గుడ్డ సంచులు పంపిణీ చేస్తున్నాం. ఈ ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి దాని నుంచి సంపద సృష్టించవచ్చు. స్వచ్ఛతలో తిరుపతికి అవార్డు వచ్చింది. తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం. దేశవిదేశాల నుంచి ఇక్కడి వస్తారు. ఈ ప్రాంతం పరిశుభ్రంగా లేకుంటే మనపై మంచి అభిప్రాయం ఉండదు' అని సీఎం తెలిపారు.

## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

'స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందు స్వచ్ఛాంధ్ర సాధించాలి. దీనికోసం సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సర్క్యులర్ ఎకానమీకి నమూనాగా తూకివాకంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు పెట్టాం. వినియోగించిన నీటిని లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద పరిశుభ్రం చేసి పొలాలకు పంపుతాం. లక్షలు, కోట్లుపెట్టి కొనుగోలు చేసిన కార్లలో వచ్చి చెత్తను రోడ్లపై వేస్తారు. మనం పీల్చే గాలి బయటనుంచే కదా వచ్చేది? దాన్ని కలుషితం చేస్తే పీల్చి అనారోగ్య పాలవుతాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

## అక్టోబర్ 2నాటికి పేరుకు పోయిన చెత్త తొలగింపు

'123 మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వేరువేసే కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రతీ రోజూ 8,899 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. ఇందులో తడి వ్యర్థాలు 5,496 టన్నులు, పొడి వ్యర్థాలు 3,403 టన్నులుగా ఉంది. వీటి తరలింపు, రీయూజ్ సమర్థంగా జరుగుతోంది. గత ప్రభుత్వం చెత్తమీద పన్ను వేయడంపై పెట్టిన శ్రద్ధ తొలగింపుపై పెట్టలేదు. 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వేసి పోయింది. అక్టోబర్ 2నాటికి 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తతీయిస్తాం. ఈ ఏడాది డిసెంబర్‌కు 100శాతం చెత్త క్లియర్ చేస్తా'మని సీఎం స్పష్టం చేశారు.

## గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి

'చిన్నప్పుడు కరెంటు లేక లాంతర్ వెలుతురులోనే చదువుకున్నాను. నేడు ఇంటిపైనే సోలార్ కరెంటు ఉత్పత్తి జరుగుతోంది.20లక్షల ఇళ్లపై సోలార్ కరెంటు అనుమతించాం. ఇల్లూ, ఆఫీస్, పొలాలు కరెంటు ఉత్పత్తిచేసే కేంద్రాలుగా తయారవుతున్నాయి.ఒకప్పుడు కరెంటు బొగ్గుతో తయారయ్యేది. నేడు విండ్ కరెంటు వచ్చింది. గ్రీన్ ఎనర్జీపై నేను శ్రద్ధ పెట్టాను. గ్లోబల్ వార్మింగ్‌వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. దీనికి పరిష్కారం గ్రీన్ ఎనర్జీనే' అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి

'రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్నీ క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా?' అని సీఎం ప్రశ్నించారు.


## చిత్తూరులో పులివెందుల రాజకీయం

ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశారు.మన ప్రభుత్వం రైతులను ఆదుకోవా లనే సదుద్దేశంతో టన్ను మామిడికి రూ. 12వేలు వచ్చేలా చేసింది. ప్రభుత్వం తరఫున రూ. 4వేలు, కొనుగోలుదారులు రూ. 8వేలు చెల్లించేఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పోసి పులివెందుల రాజకీయం చేశారు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపా డాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు' అని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా

'రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్. తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించింది మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళ్తే ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు.

- (మిగతా వివరాలు 3లో)





తిరుపతిలో కపిలేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయ అర్చకులు ఆశీర్వచనమిచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర






(2వ పేజీ తరువాయి)

అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరు జిల్లా రుణం తీర్చుకుంటా'నని ముఖ్యమంత్రి చంద్రబాబు భావోద్వేగంగా ప్రకటించారు.

### పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా

పేద పిల్లలకు కుటుంబ పెద్దలా తాను అండగా ఉంటానని, ఇది దేవుడు తనకిచ్చిన అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజావేదిక సభలో పీ-4 కార్యక్రమంపై సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో 15 లక్షలనుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళున్నాం. 2029 నాటికి పేదరికంలేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ-4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ-4 కార్యక్రమం సాకారమవుతుంది. బంగారంలాంటి పిల్లలకు చేయూతనిస్తే వారిలో విశ్వాసం పెరిగి మరో 10మందికి సాయం చేసే శక్తి వస్తుంది. పిల్లలకు అవకాశం కల్పించే బాధ్యత నాది. పైకొచ్చే బాధ్యత వారిది. ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదు. నిన్ననే 40మంది పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యాను. వారు వేల కుటుంబాలను దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఆనందంగా ప్రకటించారు.

బంగారు కుటుంబానికి ఎంపికైన డి.వినూత మాట్లాడుతూ... 'నేను ఇంటర్ బైపీసీలో 986 మార్కులు సాధించాను. ప్రస్తుతం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాను. నా చెల్లి అనిత ఇంటర్ పూర్తిచేసింది. తమ్ముడు గణేష్ 10వ తరగతి చదువుతున్నారు. మా అమ్మను 2014లో, నాన్నను కరోనా సమయంలో కోల్పోయాం. నాయనమ్మ, తాతయ్య సహకారంతో చదువుకుంటున్నాం. నేను మెడిసిన్, నా చెల్లి, తమ్ముడు సివిల్స్ చదవాలన్నది కోరిక.మాకు దారిచూపిస్తే చదువుకుని మంచిస్థాయికి వెళ్లి మరోమార్గదర్శిగా మారతాం అనికోరింది. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్రశెట్టి మాట్లాడుతూ.... వెంకటేశ్వరస్వామి ఇచ్చిన వరం సీఎం చంద్రబాబు. పీ-4 కార్యక్రమాన్ని మంచి విజన్‌తో చంద్రబాబు రూపొందించారు. ఈ పీ-4 ద్వారా ఏపీ మోడల్ స్టేట్‌లా మారుతుంది.రోటరీ క్లబ్ తరపున వినూతను, ఆమె చెల్లి, తమ్ముడు చదువు బాధ్యతలను తీసుకుంటామని ప్రకటించారు.

బంగారు కుటుంబానికి ఎంపికైన ఈశ్వరి మాట్లాడుతూ -2019లో నా భర్త చనిపోయారు. నాకు ఇద్దరు పిల్లలు. అత్తింటివారు సహకరించడం లేదు. పెద్ద కొడుకు 8, చిన్న కొడుకు 5వ తరగతి చదువుతున్నారు. నా పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరారు. దీనికి రాస్ విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాస్ సమాధానమిస్తూ.. ఈశ్వరికి మా సంస్థ ద్వారా బ్యూటిషియన్ కోర్సు అందించి ఆర్థికంగా బలపడేందుకు అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. ఆమె ఇద్దరు పిల్లలను సంస్థ ద్వారా చదివిస్తామని సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రకటించారు.





తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పారిశుధ్య కార్మికులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కాసేపు ముచ్చటించారు.











# ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు







తిరుపతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా.. రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంటును చంద్రబాబు పరిశీలించారు. ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను అడిగారు. రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని సూచించారు. తిరుపతి సహా 40నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలని పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో దేశానికి రోల్ మోడల్‌గా ఏపీ నిలిచేలా అధికారులు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.






# ఏపీతో మా ప్రయాణం ఇప్పుడే మొదలైంది

- **రాష్ట్రంలో అపార అవకాశాలు**
- **మీ అభివృద్ధి యాత్రలో భాగం పంచుకోవడం గర్వకారణం**
- **మంత్రి లోకేష్ పోస్ట్‌కు ఆనంద్ మహీంద్రా స్పందన**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి యాత్రలో భాగం పంచుకోవడం గర్వకారణమని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సోలార్ ఎనర్జీ, మైక్రో ఇరిగేషన్, టూరిజం విభాగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై తమ బృందాలు ఇప్పటికే చర్చలు జరుపుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం పోస్ట్ పెట్టారు. మంత్రి నారా లోకేష్ శుక్రవారం పెట్టిన పోస్టుకు బదులిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రయాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందని ఆనంద్ మహీంద్రా అన్నారు. 'మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది. ముున్ముందు ఏమవుతుందో చూద్దాం' అంటూ తెలుగులోనే పోస్ట్ పెట్టడం విశేషం.

మహీంద్రా నుంచి ఫ్యూరియో ట్రక్ తెలుగు అడ్వర్‌టైజ్‌మెంట్‌ను తన ఎక్స్ వేదికగా ఆనంద్ మహీంద్రా శుక్రవారం పోస్ట్ చేశారు. "ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్‌ను సొంతం చేసుకోండి.. జీవితం మార్చుకోండి" అంటూ తెలుగులో ఆ వీడియోకు క్యాప్షన్ పెట్టారు. ఆ వీడియోను చూసిన మంత్రి నారా లోకేష్.. మీ ప్రకటన హృదయాన్ని హత్తుకునేలా ఉందంటూ ప్రశంసించారు. మహీంద్రా వాహనాలకు అతిపెద్ద మార్కెట్ అయిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఇది కచ్చితంగా నచ్చుతుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అన్ని అవకాశాలున్న ఏపీలో మహీంద్రా తయారీ కేంద్రాన్ని నెలకొల్పే అంశాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు. దీనికి ఆనంద్ మహీంద్రా తాజాగా బదులిచ్చారు.

# ధన్యవాదాలు.. మనం కలిసి పనిచేద్దాం

- **మీ పెట్టుబడులు మాకు ఎంతో విలువైనవి**
- **ఏపీలో గరిష్ఠ ప్రోత్సాహకాలతో అత్యుత్తమ విధానాలు**
- **ఆనంద్ మహేంద్ర ట్వీట్‌కు బదులిచ్చిన మంత్రి లోకేష్**

అమరావతి(చైతన్యరథం):ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో తాము కూడా కలిసి నడుస్తామని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా చేసిన ట్వీట్‌పై విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు. ఈమేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడులను అత్యంత విలువైనవిగా మేముభావిస్తున్నాం. అవి మరిన్నిరంగాలకు విస్తరించే సమయం కోసం మేము ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లో పెట్టుబడులకు మహీంద్రా గ్రూప్ విస్తరణ ప్రణాళికలు రూపొందిస్తోందనే వార్తలు వస్తున్నాయి. మీరనుకుంటున్న ప్రతిరంగానికి గరిష్ఠ ప్రోత్సాహకాలను అందించే అత్యు త్తమ విధానాలను మేము అమలు చేస్తున్నాం. మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో పెట్టుబడుల కోసం కూడా మీరు మా రాష్ట్రాన్ని పరిగణించగలిగితే ఎంతో సంతోషిస్తాను. మా వేగం, సానుకూల విధానాలతో మిమ్మల్ని కచ్చితంగా ఆకట్టుకుంటామని మేము హామీ ఇస్తున్నాం. అలాగే, భాషా భేదాలు లేని స్నేహపూర్వక వాతావరణం, ఏ



భాషలో మాట్లాడాలన్నా ఇబ్బంది లేని వాతావరణం మీ సిబ్బందికి కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. భిన్నత్వంలో ఏకత్వం... అంటూ మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు



తిరుపతిలో కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామీజీని కలిసి ఆశీస్సులు తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.








# సీఏలు.. ఆర్థికవృద్ధి చోదకులు

గుంటూరు (చైతన్యరథం): ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఐసీఏఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ నిత్యయవ్వనంతో ఉరకలేసే చురుకుదనంతోనే ఉందన్నారు. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందని పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్‌లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన "స్ఫూర్తి" పేరుతో శనివారం నిర్వహించిన సీఏ విద్యార్థుల మెగా కాన్ఫరెన్స్‌కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసీఏఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసీఏఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్‌అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసీఏఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుంది, భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసీఏఐ ఉంటుందన్నారు.

### సీఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య

భారతదేశం గర్వించదగిన ఐసీఏఐ కుటుంబ సభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సీఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ)ల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సీఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధిచోదకులు. వారువ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించబడిన ప్రతి ఉద్యోగం వెనుక సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఏఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని మంత్రి లోకేష్ సూచించారు.




- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసీఏఐ
- ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి
- పెట్టుబడుల కోసం ఇతర రాష్ట్రాలతో పోటీపడతాం
- క్వాంటమ్ కంప్యూటర్‌తో మారనున్న అమరావతి దశ
- 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఐసీఏఐ స్ఫూర్తి మెగా కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

### చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు నగరం వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సీఏలను తయారుచేస్తోంది. ఇక్కడ డాక్టర్లు, ఇంజనీర్లకంటే సీఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ. 10వేల మంది వరకూ ఉంటారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సీఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సీఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం. సీఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సీఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టమని మంత్రి లోకేష్ అభివర్ణించారు.

### ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం

వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో సీఏల పాత్ర విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ ఎకౌంటెంట్. వికసిత్ భారత్‌లో భాగంగా 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష కాగా, అందులో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థికవృద్ధిలో భాగస్వామి కావడం ఏపీ బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ప్రస్తుత వాటా 4.85% కాగా, 2047నాటికి 6.67%గా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలకపాత్ర వహించాల్సి ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

### క్వాంటమ్‌తో మారనున్న రూపురేఖలు

సౌత్‌ఆసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన సీఎం చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మార్చ బోతున్నారు. మేం మార్పుకోసం ఎదురు చూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారంచుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడతామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏఎన్‌ఎస్‌ఆర్, సత్వ జీసీసీలతో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు.

### చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా

నేను విజనరీ లీడర్ చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్నిరంగాల్లో ఏపీని నెం.1గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్‌ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్

నేటి ప్రపంచంలో ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ(టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు,మెంటార్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసీఏఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సీఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్న కుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్‌సీ) వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్ఐసీఏఎస్ఏ) గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘు నందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.






చైతన్యరథం

# ఎక్లాట్ రాక విజయవాడకు గర్వకారణం

- మెడికల్ కోడింగ్‌లో అపార అనుభవం, నైపుణ్యం కంపెనీ సొంతం
- ఏపీలో నగరాలన్నీ డిజిటల్ గ్రోత్ ఇంజన్లుగా ఎదగాలి
- చంద్రబాబు బ్రాండ్ వల్లే రాష్ట్రానికి కంపెనీలు
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- గన్నవరం మేధా హైటెక్ సిటీలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి
- ప్రస్తుతం 300, ఏడాదిలోగా మరో వెయ్యి ఉద్యోగాలు కల్పించనున్న సంస్థ



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నగరం డిజిటల్ గ్రోత్ ఇంజన్‌గా ఎదగాలని కోరుకుంటున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. వైద్య సాంకేతికత, సేవల రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎక్లాట్ (జుజూూ) హెల్త్ సొల్యూషన్స్ సంస్థ విజయవాడ గన్నవరం సమీపంలో కేసరపల్లిలోని మేధా హైటెక్ సిటీ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని మంత్రి నారా లోకేష్ శనివారం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు మేధ టవర్స్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రాంగణంలో మంత్రి లోకేష్ మొక్కను నాటారు.

ఆరోగ్య సంరక్షణలో అమెరికాలోనే అతిపెద్ద వ్యవస్థను ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ కలిగి ఉంది. రెవెన్యూ, డేటా అనలటిక్స్, ఏఐ ఆధారిత క్లినికల్ డాక్యుమెంటేషన్ సొల్యుషన్స్‌లో ఈ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. మెడికల్ కోడింగ్, బిల్లింగ్, ఆడిటింగ్, క్లినికల్ డాక్యుమెంటేషన్, హెచ్‌సీసీ కోడింగ్, సాఫ్ట్‌వేర్ ఆధారిత పరిష్కారాల్లో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థకు నైపుణ్యం ఉంది. 2008లో కార్తీక్ పొల్సాని ఈ సంస్థను స్థాపించారు. స్నేహ పొల్సాని నేతృత్వంలో మరింత వేగంగా కంపెనీ తన కార్యకలాపాలను విస్తరిస్తోంది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 3వేలకు పైగా నిపుణులను నియమించుకున్న ఈ సంస్థ మనదేశంలోని హైదరాబాద్, కరీంనగర్, లక్నో, ముంబై నగరాల్లో కంపెనీ తన కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడలోని మేధ ఐటీ పార్క్‌లో 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. స్థాపించిన రెండు నెలల్లోనే 300కు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టారు. వచ్చే ఏడాదిలోగా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు.

## విజయవాడకు గర్వకారణం

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విజయవాడలో మెడికల్ కోడింగ్ కంపెనీ ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. విజయవాడ నగరానికి ఇది ఎంతో గర్వకారణం కానుంది. అంతర్జాతీయ ఐటీ రంగంలో ఏపీ ఎదుగుతున్న తీరుకు ఇదినిదర్శనంగా నిలుస్తుంది. ముందుగా సంస్థ స్థాపకులు కార్తిక్ పోల్సాని, స్నేహ పోల్సానికి హృదయపూర్వక అభినందనలు. అందరూ మెగా నగరాలపై దృష్టి సారించగా.. మీరు చిన్న నగరాలపై నమ్మకం ఉంచారు. కొద్దిమందితో ప్రారంభమైన ఈ సంస్థ, ప్రస్తుతం 3500మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. కరీంనగర్‌ను ఒక రిస్క్‌గా కాకుండా అవకాశంగా చూసి విజయవంతమ య్యారు. ఇప్పుడు అదే దృఢ సంకల్పంతో విజయవాడకు వచ్చారు. ఇది కేవలం కంపెనీ ప్రారంభం మాత్రమే కాదు.. ఎంతో మంది కలల ప్రారంభం. డిజిటల్ సాధికారతకు నాందిగా మంత్రి లోకేష్ అభివర్ణించారు.

## అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం

ప్రారంభ దశలోనే ఎక్లాట్ సంస్థ 300 ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉంది. ఏడాదిలో వెయ్యి ఉద్యోగాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. విశాఖపట్నంను ప్రపంచస్థాయి ఐటీకేంద్రంగా అభివృద్ధి చేస్తాం. తిరుపతి, కాకినాడ, అనంతపురం, రాజమహేంద్రవరం, కర్నూలు, నెల్లూరు వంటి నగరాలు కూడా డిజిటల్ వృద్ధికి హబ్‌లుగా మారాలి. ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపూర్‌కు కియాను తీసుకువచ్చాం. రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలు కర్నూలు, అనంతపురానికి తీసుకువస్తున్నాం. కడప, చిత్తూరుకు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు వచ్చాయి. నెల్లూరుకు ఎల్జీ, డైకిన్ కంపెనీలు వచ్చాయి. క్వాంటమ్ కంప్యూటింగ్ ‌ప అమరావతి కేంద్రం కానుంది. ఆసియాలోనే మొదటి 156 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటుకానుంది. ఉత్తరాంధ్రలో ఫార్మా,గోదావరి జిల్లాల్లో ఆక్వాను అభివృద్ధిచేస్తాం. ఉత్తరాంధ్రకు ఇండియాలోనే అతిపెద్ద స్టీల్ కంపెనీ ఆర్సెల్లర్ మిట్టల్ రానుంది. మనకు దార్శనిక నాయకుడు చంద్రబాబు ఉండటం వరం. 20 ఏళ్ల ముందు జరిగేదాన్ని ఆయన ఇప్పుడు ఆలోచిస్తారని మంత్రి లోకేష్ అన్నారు.

## చంద్రబాబు బ్రాండ్ వల్లే కంపెనీల రాక

ఏపీలో భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు రానున్నాయి. చాలామంది అడుగుతారు. కర్ణాటకకు బెంగళూరు ఉంది,తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, ఆంధ్రప్రదేశ్‌కు ఏముందని అడుగుతారు. నా సమాధానం ఒకటే.. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెబుతాను. నేడు ఏపీకి అనేక కంపెనీలు వస్తున్నాయంటే చంద్రబాబు బ్రాండే కారణం. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరులో నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు బడ్డీకొట్టు నడుపుకునే ఓ మహిళను కలిశాను. ఆమె భర్త మద్యానికి బానిసై చనిపోయాడు. తన ఇద్దరుపిల్లలను కష్టపడి చదివిస్తున్నారు. ప్రభుత్వం ఏం చేయాలని ఆమెను అడిగితే చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని అడిగారు. ఆ ప్రభావంతోనే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే 10లక్షల ఉద్యోగాల కల్పనకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలవల్లే ఇదంతా సాధ్యమవుతోంది. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.


## విజయం కోసం నిరంతరం శ్రమించాలి

విజయానికి దగ్గరి దారులులేవు. అందుకు యువత నిరంతరం శ్రమించాలి. నేను నా జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకున్నా. టీడీపీ ఎప్పుడూ గెలవని మంగళగిరి నియోజకవర్గం నుంచి 2019లో పోటీచేసి 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. మొదటి రోజు ఎంతో బాధపడ్డాను. తర్వాత ఐదేళ్ల పాటు శ్రమించి ప్రజల మనసు గెలుచుకున్నా. 2024ఎన్నికల్లో ఏపీలోనే మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. జీవింతంలో అనేకఇబ్బందులు,కష్టాలు ఉంటాయి. వాటన్నింటినీ అధిగమించాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## మహిళలను కించపరిచే మాటలు మానుకోవాలి

మహిళలను కించపరిచే విధంగా చాలా మంది మాట్లాడతారు. ఆ పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. మన ఇంటి నుంచే మార్పు మొదలుకావాలి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలాగా ఏడవద్దు, అమ్మాయిలాగా ప్రవర్తించవద్దు అనే మాటలు ఎప్పుడు విన్నా నాకు బాధ కలుగుతుంది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన బాధ్యత ఇక్కడున్న మహిళలందరిపైనా ఉంది. ఇంట్లో ఎవరైనా ఈ పదాలు వాడితే వద్దని గట్టిగా చెప్పాలి. ఈరోజు నేను ఈస్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మా అమ్మ. హెరిటేజ్ కంపెనీని మహిళలైన మా అమ్మ,బ్రాహ్మణి సమంవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిలో ఆ శక్తి ఉంటుంది. ఈ రోజు నా క్రెడిట్ బిల్లు బ్రాహ్మణి చెల్లిస్తున్నారు. కార్తీక్ పొల్సాని, స్నేహ పొల్సానికి అభినందనలు. ఎక్కడున్నా తెలుగు ఆంత్రపెన్యూర్స్‌ను ప్రోత్సహిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థ వ్యవస్థాపకులు,సీఈవో కార్తీక్ పొల్సాని, సీవోవో స్నేహ పొల్సాని, ఇండియా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గుర్రం, మోహిత్ శ్రీవాస్తవ, విజయవాడ బ్రాంచ్ డీజీఎం సురేష్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.







## రైతుల ఉరుసు తీసిన జగన్ రెడ్డి...

# ఆపద్బాంధవుడిగా ఆదుకున్న బాబు

వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతును నట్టేట ముంచింది జగన్‌రెడ్డి పాలన. బీమా లేదు. నష్టపరిహారం ఇవ్వలేదు. మద్దతు ధర కల్పించలేదు. ఐదేళ్లపాటు అన్నదాతను అగచాట్లకు గురిచేసిన జగన్‌రెడ్డి.. రైతుబాంధవుడిలా బహిరంగ వేదికల పైకి రావడం సిగ్గుచేటు. రోత పత్రికలో "బలిపీఠం పై అన్నదాత" శీర్షికన తప్పుడు రాతలకు తెగబడి.. కూటమి ప్రభుత్వంపై బురద కథనాలల్లడం.. వైసీపీ నిస్సిగ్గు రాజకీయానికి నిదర్శనం కాకపోదు. రైతు కోసం కాకుండా జగన్‌రెడ్డి రక్షణ కోసం ప్రచారం చేసిన సాక్షి పత్రిక దురుద్దేశ్యాన్ని ప్రజలు గ్రహించారు. రైతులను బలిపీఠం ఎక్కించిందే జగన్ ప్రభుత్వమని రైతులే చెబుతున్నారు. అధికారంలోవున్న ఐదేళ్లూ సేద్యాన్ని, సాగురైతును గాలికి వదిలేసిందే జగన్ సర్కారు. కనీసం ధాన్యం కొనుగొలు చెల్లింపులు చేపట్టకుండా రైతును యాతన పెట్టిన ఘట్టాలు రైతులు ఎప్పటికీ మరువరు. రైతు శ్రేయస్సుకు కూటమి సర్కారు చేపట్టిన మేలును ఓర్వలేని జగన్‌రెడ్డి.. తప్పుడు కథనాలను సాక్షి పత్రికలో అచ్చేసి.. నీచ రాజకీయాలకు తెగబడటం తెంపరితనమే!

### పరామర్శల డ్రామాలతో శాంతిభద్రతలకు విఘాతం

శాంతి భద్రతలకు భంగం కలిగించాలన్నదే జగన్‌రెడ్డి పరామర్శ యాత్రల రహస్య అజెండా. కష్టంలోవున్న రైతును ఆత్మహత్యలవైపు పురిగొల్పిన వైసీపీ అధినేత.. ఇప్పుడు వీధికెక్కి రచ్చకు దిగడం రాజకీయ కుట్రే. జగన్ జమనాలో దగాకు గురైన రాష్ట్ర రైతంగమే గతఎన్నికల్లో వైసీపీని విసిరికొట్టిం ది. సిగ్గుమాలిన వైసీపీ రైతు సంక్షేమం పేరిట కొత్త డ్రామాలకు తెరలేపుతూ..ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్య లకు దిగడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ.

### పరదాల వెనుక దాక్కున్న బీరుడు.. నేడు రైతు ప్రేమికుడా?

ప్రకృతి విపత్తులొచ్చిన ప్రతిసారీ రైతును నట్టేట వదిలేసి.. పరదాల వెనుక దాక్కున్న జగన్‌రెడ్డి, ఏనాడూ రైతును ఆదుకున్నది లేదు. అప్పుల ఊబిలో కూరుకుని ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను ఏనాడూ పరామర్శించింది లేదు. ఇప్పుడు మార్కెట్ యార్డుల్లోకి తెగబడి.. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్రశాంత రాష్ట్రంలో కల్లోలం లేపేందు కు ప్రయత్నించడం కుటిల రాజకీయమే. జగన్‌రెడ్డి పాలనలో సరాసరిన ఏటా 700 రైతు ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానా నికి, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానానికి చేరిన ఆంధ్ర.. తలదించుకోవాల్సిన పరిస్థితికి చేరింది. అప్పుడెప్పుడూ రైతును పల్లెత్తు మాటతో పరామర్శించని జగన్‌రెడ్డి.. రైతుకు అన్యాయం జరిగిపోతోందన్న అబద్ధాలతో రోడ్డెక్కడం.. పక్కా పబ్లిసిటీ స్టంటే. ఐదేళ్ల అసమర్థ పాలనలో అన్యాయ మైపోయిన రైతుకు ఇప్పుడు కావాల్సింది -పచ్చి అబద్ధాలు చెప్పే పెదవులు కాదు. అక్కున చేరుకుని నిజమైన సాయంచేసే చేతులు. అది కూటమి ప్రభు త్వానికి.. రైతు బాంధవుడు చంద్రన్నకే సాధ్యమని రైతుకూ తెలుసు. జగన్ తాజా డ్రామాలకు రైతునుంచే చుక్కెదురవ్వడమే అందుకు నిదర్శనం!

### కుళ్లు కుతంత్రాల బ్రాండ్ అంబాసిడర్

రైతన్న చంద్రన్నకు ఓటేశాడన్న కక్షతోనే జగన్‌రెడ్డి ఐదేళ్లపాటు రైతులపై పగచూపాడు. ఇప్పుడు సాక్షి పత్రికల ద్వారా నటన మొదలు పెట్టడం, ప్రజలను మోసం చేయాలన్న మరో ప్రయత్నమే! రైతుల సమస్యలపై జగన్ మాట్లాడటం విడ్డూరంగా అనిపిస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడే రైతుల పేరుతో షో పెట్టి, అసలు రైతులేలేని సభల్లో వైసీపీ కార్యకర్తలతో రచ్చ చేయించడం జగన్‌కు అలవాటైన రాజకీయం. సంక్షేమం మాటల్లో కాదు... చేతల్లో ఉండాలి. జగన్‌రెడ్డి చేతల్లో మాత్రం కుళ్లు కుతంత్రాలేనన్నది నిజం.

### మిర్చి రైతులకు జగన్‌రెడ్డి మోసం... ఆదుకున్న కూటమి

4 లక్షల ఎకరాల్లో మిర్చిపంట నష్టం చవిచూసినా, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారమూ ఇవ్వలేదు. కనీస మద్దతు ధర మాటలకే పరిమితమైంది. ఇదే సమయంలో మునుపటి టీడీపీ ప్రభుత్వం క్వింటాకు రూ.1500 బోనస్‌తో రూ.130 కోట్లు అందించింది. ఇది రాజకీయం కాదు, రైతుపట్ల నిజమైన బాధ్యత. జగన్‌రెడ్డి పాలనలో మాటలు మాత్రమే మిగిలాయి - చేతలు లేవు. 2021లో మిర్చి ధరలు పడిపోయినప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోలేదు జగన్ సర్కారు. కానీ కూటమి ప్రభుత్వం క్వింటాకు రూ.11,700 ధర నిర్ణయించి, కేంద్రంతో కలిసి కొనుగోలుకు చర్యలు తీసుకుంది. ఇదీ రైతుపట్ల నిస్వార్థమైన సేవ.

### మామిడి రైతుల మోసం -లాభం వైసీపీ ప్రైవేటు సంస్థలకే

తోతాపురి మామిడి రైతులనుంచి కేజీకి రూ.1-2కి కొనుగోలు చేయాలని పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి సంస్థలు కుట్రలు పన్నితే, జగన్‌రెడ్డి మౌనంగా వహించాడు. అదే ఇప్పుడు కూటమి ప్రభుత్వం 4 లక్షల టన్నులకుపైగా మామిడి కొనుగోలు చేసి, కేజీకి రూ.12 చెల్లిస్తూ రైతులకు ఊరటనిస్తోంది. ఇది నిజమైన రైతు పాలన. జగన్ పాలనలో వ్యాపార దోపిడీ... కూటమి పాలనలో రైతు సంక్షేమం! ఇది కదా రైతు రాజ్యమంటే అని రైతు సంతోషంగా ఉన్నాడు.

### రైతు భరోసా పేరుతో దగా -కేంద్ర నిధుల దారి మళ్లింపు

జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చినదేమీ లేదు. కేంద్ర నిధులను సైతం దారిమళ్లించి.. భరోసా పేరిట రైతులను దగా చేశాడు. ఐదేళ్లలో ఒక్క రైతుకూ గిట్టుబాటు ధర అందలేదంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు అదే జగన్.. కూటమి పథకాలను విమర్శించడం ప్రజలను మరోసారి మోసగించాలనే ప్రయత్నమే. "పిల్లి కళ్లు మూసుకుని పాలుతాగుతూ.. తననెవరూ చూడడం లేదన్నట్టుంది" జగన్‌రెడ్డి వాలకం!

### ధరల స్థిరీకరణ నిధి: మాటల జగన్ -చేతల్లో శూన్యం

రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఉందంటూ హడావుడి చేసిన జగన్, ఒక్క రూపాయి కూడా రైతుకివ్వలేదు. జీవోలు ఇచ్చినట్టు చెబుతూ అమలులో నోరు మూసుకున్నాడు. ఏంపాలన చేశాడో తనకే అర్థంకాలేదు. అసలు జగన్ చేసింది పాలన కాదు -మోసం. మాటలు చెప్పే వారుకాదు, నమ్మకాన్ని నిలబెట్టే నేతలే రైతుకు కావాలి. జగన్ మాత్రం అబద్ధాలే బతుకుబండిగా పెట్టుకున్నారు.

### చంద్రన్నే రైతన్నను నిజంగా ఓదార్చిన నాయకుడు

ధాన్యం బకాయిల రూపంలో జగన్ ప్రభుత్వం వదిలేసిన రూ.1,674 కోట్లు కూటమి ప్రభుత్వం నెలలోనే చెల్లించింది. ఖరీఫ్, రబీలో 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసి, దాదాపు రూ.18 వేలకోట్లు 24 గంటల వ్యవధిలోనే ఖాతాల్లో జమచేశారు చంద్రన్న. ఇదే అసలైన పాలనకు నిదర్శనం. మాటలతో మాయ చేయడం కాదు, చేతల్లో భరోసా ఇవ్వడమే పాలనకు లక్షణం. చంద్రబాబు నిజంగా రైతు పక్షాన నిలిచిన నేత.

### డ్రిప్ ఇరిగేషన్‌కి నయా ఊపిరి - చంద్రన్న వల్లే సాధ్యం

రాయలసీమ రైతుల జీవితాల్లో వెలుగు నింపిన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని.. జగన్‌రెడ్డి పాలనలో అర్థరహితంగా నిలిపివేయడం తీవ్రమైన వెనకడుగు. చంద్రన్న హయాంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ, ఇతర చిన్న రైతులకు 90 శాతం వరకు మద్దతుతో బిందు, తుంపర సాగుకు సంబంధించిన పరికరాలను అందజేసారు. కోస్తా జిల్లాలకు 70 శాతం, సాధారణ రైతులకు కనీసం 50శాతం రాయితీతో వ్యవసాయాన్ని ఆధునీకరించాలన్న లక్ష్యం ఉండేది. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక, ఈ పథకాలు కేవలం లెక్కలకే పరిమితమయ్యాయి. 2018-19లో దేశంలో డ్రిప్ ఇరిగేషన్‌లో ఏపీ తొలిస్థానంలో ఉండగా, 2019-20లో నాలుగో స్థానానికి పడిపోయింది. ఐదేళ్లపాటు ఈ పథకం గాలికొదిలేశారంటే, రైతుపట్ల జగన్ వైఖరి ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుంది.

రాయలసీమ ఉద్యాన రంగంలో చంద్రన్న ప్రాధాన్యత అంతులేనిది. 2017-18లో ఉద్యానవనాల్లో 17.16 శాతం వృద్ధి నమోదు కాగా, 13 జిల్లాల్లో రాష్ట్ర స్థూల అదనపు విలువలో 63.52శాతం రాయలసీమ నుంచే వచ్చింది. ఇందుకు మూలకారణం చంద్రబాబు తీసుకువచ్చిన ఆధునికీకరణ, సూక్ష్మ సాగు, ఉద్యాన సాగు విధానాలు. కోటి ఎకరాల్లో ఉద్యాన సాగు కల్పించాలని, ప్రతి ఎకరానికి నీటి లభ్యత ఉండేలా చంద్రన్న కృషి చేశారు. కానీ జగన్ హయాంలో మామిడి మార్కెట్ కుప్పకూలి, రెండోస్థానంలో ఉన్న తెలుగు రాష్ట్రాల్లో మామిడి కాయల ఎగుమతి భారీగా పడిపోయింది. అరటి రైతులకు తగిన ధరలూ, మద్దతూ లభించలేదు. ఇదే జగన్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం.

కూటమి ప్రభుత్వం తిరిగి బాధ్యతలు చేపట్టిన వెంటనే, డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించి, ఎస్సీ,ఎస్టీ రైతులకు 100శాతం,ఇతరులకు 50-90 శాతం రాయితీతోమళ్లీవ్యవసాయాన్ని చైతన్యవంతం చేస్తోంది.ఉద్యానరంగంలో అనంతపురంజిల్లాలో రూ.14,740కోట్లు,చిత్తూరులో రూ.13,017 కోట్లు, కర్నూలులో రూ.11,310 కోట్ల ఆదాయం సాధించగలిగిన విధంగా టీడీపీ హయాంలో వ్యవ సాయరంగానికి బలం చేకూరింది. అంతేకాకుండా 2.2లక్షల ఉద్యాన రైతులకు రూ.384 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కూడా చంద్రన్నదే.

### సాక్షి పత్రిక... అబద్ధాల ప్రచారానికి వేదిక

పత్రికల ద్వారా జగన్ చేస్తోన్న అప్రచారాలు ప్రజలకు నవ్వు తెప్పిస్తున్నాయి. ఒకవైపు చేతలతో రైతుల పక్షాన నిలిచే కూటమి ఉంటే, మరోవైపు అబద్ధాలతో ప్రజలను మోసం చేయాలన్న జగన్ కుట్రలు. ఇప్పుడు ప్రజలు చైతన్యంతో ఉన్నారు. వాస్తవాలను చూడగలుగుతున్నారు. అబద్ధాలతో నడిపే రాజకీయ ప్రయోగం ఇప్పుడు ఫలించదు.

- టి.నిర్మలా జ్యోతి, అనలిస్ట్

### వ్యవసాయరంగంలో తొలి ఏడాది వైసీపీ, కూటమి పాలనల మధ్య వ్యత్యాసాలు

| అంశం | జగన్‌రెడ్డి పాలన | చంద్రబాబునాయుడు పాలన |
|---|---|---|
| బడ్జెట్ | రూ.20,675 కోట్లు | రూ.43,403 కోట్లు |
| ధరల స్థిరీకరణ నిధి | రూ. 3000 కోట్లు చేస్తానని చేయలేదు. | అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రూ.6000 కోట్లతో అమలు |
| కౌలు రైతులు | కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ప్రస్తావించలేదు. | కౌలు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రూ.3,826 కోట్లు రుణాలు మంజూరు |
| ధాన్యం కొనుగోలు | ధాన్యం అమ్మిన 3 నెలలకుగాని జమలేదు.. | 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ |
| డ్రిప్ ఇరిగేషన్ | ఈ పథకాన్ని 2020లో నిలిపేశారు. | పథకాన్ని పునరుద్ధరించి.. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, ఇతర రైతులకు 50-90 శాతం రాయితీలు. రాయితీతో సూక్ష్మ సేద్య పరికరాలు. 5 ఎకరాల వరకూ రూ.2.18 లక్షల సాయం. |
| విద్యుత్ సాయం | వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతులపై భారం | రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ పునరుద్ధరణ |
| మత్యకారులకు వేట సాయం | 2020 జనవరిలో రూ.10వేలు. అదీ అరకొరగా అందజేత. | 1,29,178 మంది మత్స్యకారులకు రూ20 వేలు చొప్పున నేరుగా వారి ఖాతాలో జమ. |
| అన్నదాత సుఖీభవ | వైఎస్సార్ రైతు భరోసా పేరుతో ఇస్తానని మాట తప్పి, రూ.13,500లకే పరిమితం చేశాడు.. | అన్నదాత సుఖీభవ పథకం 2019 టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. అదే పేరుతో ప్రతి యేటా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు అందించనుంది. |
| వ్యవసాయ వృద్ధిరేటు | 2019-24లో 10.22శాతం పడిపోయింది. | కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే 22.86శాతం పెరిగింది. |

## వైసీపీ పాలనలో సీమకు అన్యాయం...

# చంద్రబాబు రాకతో అభివృద్ధి బాటలు

- చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధిపథంలో దూసుకుపోతున్న రాయలసీమ
- చెప్పినవిధంగా ఏడాదిలోనే హంద్రీనీవా ఫేజ్-1నుంచి నీటి విడుదల
- ఐదేళ్ల వైసీపీ కాలంలో సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం
- ప్రాజెక్టులు కొట్టుపోయినా.. ప్రజలు చనిపోయినా పట్టించుకోని జగన్‌రెడ్డి
- అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ సీమ నేతలతో తప్పుడు ప్రెస్‌మీట్లు
- టీడీపీ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్న సీమ జిల్లాలు
- సోలార్ హబ్‌గా మారిన రాయలసీమ జిల్లాలు
- ఏడాదిలోనే సీమ ప్రాంతానికి రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు,
- 46 భారీ ప్రాజెక్టులు, 1.26 లక్షలమందికి ఉపాధి అవకాశాలు

రాయలసీమలో కరువు కాటకాలను ప్రారదోలేందుకు, వలసలను నివారించేందుకు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయాన్ని కాపాడుతూ, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తూ, రవాణా సౌకర్యానికి మెరుగులు దిద్దుతూ, గత ప్రభుత్వం రద్దు చేసిన డ్రిప్ ఇరిగేషన్‌కు మళ్లీ రాయితీలిచ్చి ప్రొత్సహిస్తూ, ఎయిర్‌పోర్టుల విస్తరణకు చర్యలు తీసుకుంటూ, కేంద్ర విద్య సంస్థలను స్థాపిస్తూ, సోలార్ పవర్‌కు సీమను హబ్‌గా మారుస్తూ, గోదావరి జలాలతో రాయలసీమను పచ్చని సీమగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అహర్నిశలూ కష్టపడుతుంటే... చూసి ఓర్వలేక కడుపుమంటతో రాయలసీమ బిడ్డగా చెప్పుకునే జగన్‌రెడ్డి అడ్డుకునే కుట్రలు చేస్తూ, విషపు రాతలు, అబద్ధపు విమర్శలతో తనలోని అహాన్ని, అక్కసు వెల్లగక్కుతున్నాడు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికీ నోచుకోని సీమ జిల్లాలకు... నేడు టీడీపీ ప్రభుత్వ ఏడాది పాలనలోనే అనేక పరిశ్రమలు, ప్రాజెక్టులు రావడం చూసి, రేపు వైసీపీ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, ఇలా టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేలా జగన్‌రెడ్డి అండ్ ముఠా బయలుదేరింది. హంద్రీనీవాకు కాలువలకు ఏడాదిలోనే ఫేజ్-1, ఫేజ్-2 పనుల కోసం రూ.3,890 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 12 ఏళ్ల తర్వాత 12 పంపుల ద్వారా సాగునీటిని సీఎం నారా చంద్రబాబు విడుదల చేసి రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని హామీ ఇచ్చారు. ఇది మిగుడుపడని వైసీపీ సీమ నేతలు ప్రెస్‌మీట్లు పెట్టి.. టీడీపీ ప్రభుత్వంపై తప్పుడు విమర్శలకు దిగుతున్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఐదేళ్ల కాలంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసింది శూన్యం. కుప్పంలో హంద్రీనీవా ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు ఒక డ్రామా ఆడి సాయంత్రానికే జగన్‌రెడ్డి పరువు పోగొట్టుకున్నాడు. ఇప్పుడు చెప్పిన విధంగా టీడీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి.. వేగంగా పనులు చేయిస్తుంటే జీర్ణించుకోలేని జగన్‌రెడ్డి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నాడు.

### అధికారంలోఉండి సీమ ప్రాజెక్టులకు చేసిందేమిటి?

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యహరించింది. 2021 నవంబర్ 18న వైసీపీ అధినేత సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 39మంది ప్రాణాలు కోల్పోయారు. అయినా ఆ విషయం జగన్‌రెడ్డికి పట్టలేదు. 2024 మే వరకు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. 2021లో వరదలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ జలాశయం దిగువన ఉన్న రోడ్డు, ఇతర కట్టలు కొట్టుకుపోయాయి. వాటి మరమ్మతులకు రూ.11 కోట్లతో ప్రతిపాదనలు పంపినా జగన్‌రెడ్డి నిధులు మంజూరు చేయలేదు. 2020 ఆగస్టు, 2021 సెప్టెంబరు నెలల్లో శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లపైనుంచి నీరు పొంగిపొర్లినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. 2021లో కురిసిన భారీ వర్షాలకు పింఛా ప్రాజెక్టు మట్టికట్ట కొట్టుకుపోయింది. రాయలసీమలోని అత్యంత కీలకమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్వహణకు సైతం నిధులివ్వలేదు. వీటి నిర్వహణను పట్టించుకోకుండా ఎన్నికలవేళ తలాతోకాలేని రాయలసీమ ఎత్తిపోతల పథకం అంటూ కొత్తనాటకానికి తెరతీశాడు. కేంద్రం అనుమతులు నిరాకరించడంతో తోకముడిచాడు. ఇలా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు చేసింది గుండుసున్నా మాత్రమే.

### రాయలసీమ ప్రాజెక్టులకు రూ.6,613 కోట్ల నిధులు

రాయలసీమలో తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా సుజల స్రవంతివంటి సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించిందే తెలుగుదేశం ప్రభుత్వం. నేడు వాటిని పూర్తిచేసి సీమ ప్రజలకు సాగు, తాగునీటిని అందజేస్తోంది. గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.4,530 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసింది. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యధికంగా రూ.6,613 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారు.

| జిల్లా / ప్రాంతం | ప్రాజెక్ట్ పేరు | ఖర్చు /ప్రతిపాదిత నిధులు (రూ.కోట్లలో) |
|---|---|---|
| రాష్ట్ర స్థాయి | తెలుగుగంగ | ఖర్చు: రూ.406.46 కోట్లు<br>ప్రతిపాదన: రూ.840.30 కోట్లు |
| రాష్ట్ర స్థాయి | హంద్రీ-నీవా సుజల స్రవంతి | రూ.3,243.64 కోట్లు<br>(నిరుడు: రూ.1,586.18 కోట్లు) |
| కడప జిల్లా | గాలేరు-నగరి | రూ.488.57 కోట్లు |
| | పులివెందుల కాలువ (కెనాల్) స్కీం | రూ.170.69 కోట్లు |
| | మైలవరం కాలువ | రూ.4.25 కోట్లు |
| అనంతపురం జిల్లా | తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ స్టేజ్-1 | రూ.37 కోట్లు |
| | తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ స్టేజ్-2 | రూ.3.23 కోట్లు |
| కర్నూలు జిల్లా | తుంగభద్ర ఎల్‌ఎల్‌సీ | రూ.32 కోట్లు |
| | కేసీ కాలువ | రూ.183.89 కోట్లు |
| | ఎస్ఆర్ విభాగం-తెలుగు ఎస్ఆర్బీసీ | రూ.9.02 కోట్లు |
| | గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ | రూ.34.06 కోట్లు |
| | గాజుల దిన్నె | రూ.11.98 కోట్లు |
| | తాగునీటి చెరువులు (68) | రూ.37 కోట్లు |

### ఇచ్చిన మాటమేరకు హంద్రీనీవానుంచి నీటి విడుదల

ఇచ్చిన మాటమేరకు వంద రోజుల్లో హంద్రీనీవా కాలువ విస్తరణ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.696 కోట్లతో చేపట్టిన విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. ప్రస్తుతం ఫేజ్-1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1,600 క్యూసెక్కులమేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి నీటిని నింపేందుకు ఆస్కారం ఏర్పడింది. కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 6 లక్షల ఎకరాల సాగునీరు, 33 లక్షలమంది ప్రజలకు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. హంద్రీనీవా మొదటి, రెండోదశల పనులకు రూ.3,890 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేస్తుంది.

### డ్రిప్ ఇరిగేషన్‌లో దేశానికే రోల్ మోడల్‌గా రాయలసీమ

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్‌ను సబ్సిడీలను రద్దు చేసి మొత్తం పథకాన్నే నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిందు, తుంపర్ల సేద్యంలో అసమాన ప్రతిభను కనబరిచింది. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో డ్రిప్ ఇరిగేషన్‌లో ఏపీ గణనీయమైన పురోగతి సాధించి మొదటిస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో సుమారు 6 లక్షల హెక్టార్లకుపైగా భూమిలో మైక్రో ఇరిగేషన్‌ను విస్తరించింది. దేశంలో బిందుసేద్యం పరికరాల వినియోగంలో అగ్రస్థానాల్లో రాయలసీమ జిల్లాలు నిలిచాయి.

### కర్నూలులో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ

కర్నూలు జిల్లా పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. మరో మూడు నెలల్లో ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం కాబోతుంది. ఆహారశుద్ధి రంగంలో రూ.30వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. రాయలసీమలో 10 టమోట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వం. ఏటా 50వేల టన్నుల టమాటా కొనుగోలుచేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

### ఉద్యాన పంటలు

ఉద్యాన రైతులు ఏటా ఎకరానికి కనీసం రూ.లక్ష ఆదాయం ఆర్జించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మిరప, అరటి, మామిడి, ఆయిల్‌పామ్, కోకో, డ్రాగన్‌ఫ్రూట్, జీడిమామిడి, కాఫీ, కొబ్బరి, టమాటా, ఉల్లివంటి 11 పంటలతో 24 క్లస్టర్లు ఏర్పాటు చేసి, రైతులకు తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 18.23 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగవుతున్నాయి. రానున్న ఐదేళ్లలో వీటిని రెట్టింపుచేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమలో 10,000 రైతులకు రూ.50 కోట్ల వ్యయంతో సబ్సిడీపై హైబ్రిడ్ వంగ విత్తనాల సరఫరా చేసింది. 20,000 టన్నుల ఉత్పత్తుల ఎగుమతి లక్ష్యంగా పెట్టుకుంది. విత్తనాలు, ఎరువులపై 50-70శాతం సబ్సిడీపై అందించేందుకు రూ.500 కోట్ల ప్రభుత్వం కేటాయించింది.

### పారిశ్రామిక హబ్‌గా రాయలసీమ

కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ.5 వేల కోట్లతో పారిశ్రామిక నోడ్‌లు కేంద్ర సహకారంతో ఏర్పాటయ్యాయి. రాయలసీమలో రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులతో 46 భారీ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. 1.26 లక్షలమందికి ఉపాధి లభించనుంది. కర్నూలు జిల్లాలో పరిశ్రమల నీటి అవసరాలు తీర్చేందుకు రూ.200 కోట్లతో 57 కి.మీ. పైపులైన్ నిర్మించనున్నారు. రాయలసీమలో 27 భారీ సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులు (పీఎస్పీ), బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టుల నిర్మాణం ముఖ్యమంత్రి కృషి ఫలితమే. దాదాపు రూ.లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు రాయలసీమ జిల్లాకు రానున్నాయి.

### కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు


కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయంలో రాత్రివేళల్లో విమానాల రాకపోకలకు వీలుగా రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కర్నూలునుంచి విజయవాడకు వారంలో మూడు రోజులపాటు కొత్త విమాన సర్వీస్ ప్రారంభమైంది. కడప విమానాశ్రయానికి గతంలో రెండు విమాన సర్వీసులు నడుస్తుండగా.. ఇప్పుడు వాటి సంఖ్య నాలుగుకు పెరిగింది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటవుతోంది. కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.120 కోట్లతో కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో 299 గ్రామాలకు వాటర్ గ్రిడ్ కింద తాగునీరు అందించేందుకు రూ.480 కోట్ల ఖర్చు చేస్తోంది కూటమి ప్రభుత్వం. బద్వేలు-నెల్లూరు మధ్య రూ.3653 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ఇలా ఏడాది కాలంలోనే రాయలసీమకు చెప్పిన విధంగా అభివృద్ధిని చేసి చూపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రభుత్వంపై పొంతనలేని విమర్శలకు దిగుతూ, జగన్‌రెడ్డి, వైసీపీ సైకో నేతలు ప్రజల్లో మరింతగా దిగజారుతున్నారు. 2024 ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు జగన్‌రెడ్డికి కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయం. నిస్సిగ్గు రాజకీయంతో అభివృద్ధిని అడ్డుకునేందుకు విష ప్రచారాలు సాగిస్తే.. రాబోయే రోజుల్లో రాయలసీమలో జగన్‌రెడ్డి ఉనికే కోల్పోవడం ఖాయం. చంద్రబాబు సారథ్యంలో రానున్న నాలుగేళ్లల్లో రాయలసీమ మరింత అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నది నూరుశాతం సత్యం.

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్

## ప్రతిష్టాత్మకంగా

# సుపరిపాలనలో తొలి అడుగు


కుప్పంలో (ఫైల్)

- 18 రోజుల్లో 50 లక్షల ఇళ్లకు డోర్ టు డోర్
- లోకేష్ పర్యవేక్షణలో ప్రతి ఇంటిని టచ్ చేసేలా
- ఏడాది పాలనలో విజయాలు వివరిస్తూ ముందుకు
- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై స్పందన
- కార్యక్రమంపై ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డ్‌తో నివేదికలు


మంగళగిరిలో (ఫైల్)

అమరావతి (చైతన్యరథం): విధ్వంస పాలనకు చరమగీతం పాడి సుపరిపాలన వైపు అడుగుపెట్టి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది తెలుగుదేశం ప్రభుత్వం. గత ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తోంది. ఓ వైపు సంక్షేమాన్ని అందిస్తూనే మరోవైపు నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాం ధ్రప్రదేశ్‌గా మార్చేందుకు విజన్ 2047తో దూసుకుపోతోంది. కూటమి అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న శు భ తరుణంలో ఏడాది పాలన విజయాలను ప్రజలకు వివరిస్తూ డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అని పథకాలు వారికి అందుతున్నాయా లేదా? ఇంకా ప్రజలు ఏం ఆశిస్తున్నారు? వంటి అంశాల గురించి తెలుసుకునేందుకు సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మొదలు పెట్టింది. జూలై 2న కుప్పంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంగళగిరిలో నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

### 50 లక్షలకు పైగా ఇళ్లకు కార్యక్రమం

సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ సంక్షేమం, అభివృద్ధి విజన్‌ను వివరిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్త లు, నాయకులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళుతున్నారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తు న్న పథకాల గురించి వివరిస్తున్నారు. అంతేకాకుండా ఆయా కుటుంబాలకు అందుతున్న పథకాల గురించి కూడా తెలుసుకు ని ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి పథకాల్ని, కార్యక్రమాలను ఆశిస్తున్నారు వంటి అంశాల్ని కూడా నమోదు చేసుకుంటు న్నారు. మొత్తంగా ఈ 18 రోజుల్లో 50 లక్షలకు పైగా ఇళ్లను సందర్శించి సరికొత్త రికార్డు సృష్టించారు.

### సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ లక్ష్యాలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు పింఛన్లు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు, దీపం 2 తదితర పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్ని తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల గురించి వివరిస్తున్నారు. పెట్టు బడుల ద్వారా మన యువతకు వస్తున్న ఉద్యోగావకాశాలు, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అన్నది ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. రాబోయే నాలుగేళ్లలో చేపట్టబోయే అభివృద్ధి చర్యలను వివరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలు ఇంకా ఎలాంటి సంక్షేమ పథకాలు, కార్యక్ర మాలు ఆశిస్తున్నారో అడుగుతున్నారు.

### మూడు ప్రాంతాలు.. మూడు కరపత్రాలు

సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఆయా ప్రాంతాల్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి వివరిస్తూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను కూడా ఒక కరపత్రం రూపంలో సిద్ధం చేసి ప్రజలకు అందించింది. ఆయా ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ ఉత్తరాంధ్ర, మధ్యాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు విడివిడిగా కరపత్రాలను సిద్ధం చేసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చాలా స్పష్టంగా తెలిసేలా వివరిస్తున్నారు.

### ప్రతిఒక్కరూ కచ్చితంగా పాల్గొనాల్సిందే

తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు. ఇక్కడ కార్యకర్తే అధినేత. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతిఒక్క కార్యకర్త ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అందుకే వారికి మరింత ప్రోత్సాహన్ని అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మహానాడు కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా తమ నియోజక వర్గ పరిధిలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

### మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో కార్యక్రమం

సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మంత్రి నారా లోకేష్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందుకే కార్యక్రమం మొదలైన దగ్గర నుంచి ఈరోజు వరకు ప్రతిరోజూ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్నారు. వారిని ఎప్పటికప్పుడు మోటివేట్ చేస్తూ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు నిరంతరంగా కృషి చేస్తున్నారు. ఉత్సాహంగా పనిచేసిన కార్యకర్తలు, నాయకులను స్వయంగా అభినందిస్తున్నారు. మీ వెనుక నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ఏ చిన్న సమస్య రాకుండా టెక్నాలజీ ద్వారా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారు. అంతేకాకుండా ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే తెలుసుకుని దాన్ని పరిష్కరిస్తున్నారు. మరోవైపు మంత్రులు కూడా దాదాపు 80 నుంచి 85 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా కార్యక్రమాన్ని లోకేష్ రూపొందించారు.

### డ్యాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ

సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యొక్క కబ్ (క్లస్టర్, యూనిట్, బూత్) నాయకుల దగ్గర నుంచి కుటుంబ సాధికార నాయకులు, పొలిట్‌బ్యూరో వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. వారంతా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఎప్పటికప్పుడు ఎంఎంటీ, ఐవీఆర్‌ఎస్‌ల ద్వారా అలర్ట్ చేశారు. అంతేకాకుండా వారు ఎన్ని ఇళ్లకు వెళ్లారు అనే విషయాన్ని సాయంత్రానికి డ్యాష్ బోర్డ్‌లో అప్డేట్ అయ్యేలా చూశారు. దీనిద్వారా తక్కువ రోజుల్లోనే ఎక్కువ ఇళ్లని కవర్ చేయగలిగారు. స్వర్ణాం ధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర పునర్నిర్మాణాన్ని తలకెత్తుకున్న తెలుగుదేశం ప్రభుత్వ నిబద్ధతకు ఈ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఒక అద్భుతమైన నిదర్శనం. అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు ప్రత్యక్షంగా తెలి యజేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని మరింత పొందే విధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరుగుతోంది.

# ఇచ్చిన మాట తప్పం.. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం

- రూ.500 కోట్లు ఇస్తే వెలుగొండ పూర్తవుతుందని వైసీపీ నేతలంటున్నారు
- మరి ప్రాజెక్టు పూర్తి కాకుండా జగన్ జాతికి ఎలా అంకితం చేశారు?
- ప్రజలను మోసం చేసారని ఒప్పుకున్నట్లే కదా
- వెలిగొండ పూర్తి చేసి ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- ఆనంద, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు లక్ష్యం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

మార్కాపురం (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో మంత్రి డా.స్వామి పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి తర్లుపాడు, సీతానాగులవరం, బోడపాడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. తర్లుపాడు ఏరియా హాస్పిటల్‌లో రూ.50 లక్షలతో నిర్మించిన అదనపు భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు రాయితీ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి డా.స్వామి మాట్లాడుతూ....ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా



ఏర్పాటు చేసి తీరుతాం, దీనిపై మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించి ఒక కమిటీని నియమించారని తెలిపారు. మార్కాపురం జిల్లా చేసిన తర్వాతే ఈ ప్రాంత ప్రజలను ఓట్లు అడుగుతాం. రూ.500 కోట్లు ఇస్తే వెలుగొండ పూర్తవుతుందని వైసీపీ నేతలు గొంతులు చించుకుంటున్నారు. మరి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు జగన్ జాతికి ఎలా అంకితం చేశారు? అంటే జగన్ మోసం చేశారని వైసీపీ నేతలు ఒప్పుకుంటున్నట్లే కదా? వైసీపీ బతుకంతా అబద్ధాలు, మోసాలే. వైసీపీ మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వెలిగొండ మేం పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. వైసీపీ హయాంలో జిల్లాలో జరిగిన అభివృద్ధి శూన్యం. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ మొదటి విడత రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నిరుద్యోగ భృతి కూడా త్వరలో అమలు చేస్తాం. వైసీపీ లాగా మేము ప్రజలను మోసం చేయం, ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం. ఆనంద, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో పేదల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. గుండె జబ్బుకు సంబంధించి రూ. 40 వేలు విలువైన ఇంజక్షన్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాధిస్తోందని మంత్రి డా. స్వామి తెలిపారు.

# అజాత శత్రువు అశోక్ గజపతిరాజు

## గోవా గవర్నర్‌గా నియామకం సంతోషకరం - స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన హోంమంత్రి అనిత

విజయనగరం (చైతన్యరథం): అజాత శత్రువు పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావటం సంతోషకరమని రాష్ట్ర హోంమంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అశోక్ గజపతి రాజును శనివారం కలిసి విజయనగరంలోని ఆయన నివాసంలో కలిసి మంత్రి అనిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకంతో ఆయన సేవలు దేశవ్యాప్తంగా విస్తరించాయన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు నీతి, నిజాయితీలకు మారుపేరు అని కొనియాడారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నప్పుడు ఎవరిపైననా సరే ఏదో ఒక ఆరోపణ ఉంటుందని, అయితే అలాంటి వాటికి అవకాశం ఇవ్వని కడిగిన ముత్యంలాంటి నాయకుడు అశోక్ గజపతిరాజు అన్నారు. చిన్న రికమండేషన్ చెయ్యమని ఎవరైనా వెళితే.. మీకు సిఫార్సు చేస్తే, ప్రజాస్వామ్యంలో మరొక వ్యక్తి నష్టపోతారని చెప్పి పంపిచే ఏకైక నాయకుడు అశోక్ గజపతిరాజు మాత్రమే అన్నారు. ఆయన



గత యాభై ఏళ్లుగా విజయనగరం జిల్లాకు అనేక సేవలు చేశారు. ఎంతో మందికి సేవలు అందిస్తూ, మాన్సాస్ ట్రస్ట్‌ను నడుపుతున్న మంచి మనసున్న వ్యక్తి. ఆయన వారసత్వంగా ఆయన కుమార్తెను ఎమ్మెల్యేగా గెలిపించారు. సమాజానికి మంచి చేయాలని ఆలోచతోనే ఆయన కుమార్తెను కూడా రాజకీయాల్లోకి తీసుకు వచ్చారు . అజాత శత్రువుగా పేరు పొందిన వ్యక్తి అశోక్ గజపతిరాజును గత వైసీపీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టిందో అందరికీ తెలుసు. ఆ రోజు ఆయన పడ్డ బాధను నేను స్వయంగా దగ్గర నుండి చూసాను. ఏదో రకంగా ఆయన్ను, ఆయన కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టి వేధించారు. ఆయనపై కక్షగట్టినట్లుగా వ్యవహరించారు. ఆయనతో పాటు ఎంతోమంది సీనియర్లను జగన్ వేధింపులకు గురిచేశాడు. అందుకే అధః పాతాళానికి పడిపోయి 151 నుండి 11 సీట్లకు దిగజారాడు. ఎవరైనా సరే సమాజానికి ఉపయోగపడే విధంగా రాజకీయాలు చేయాలి. విలువలు, ఆదర్శం, నీతి, నిజాయితీ కలిగిన అశోక్ గజపతిరాజు లాంటి వ్యక్తిని చూసి ఎంతో నేర్చుకున్నాం. ఆయన సేవలను గుర్తించిన సీఎం చంద్రబాబు సముచిత గౌరవం కల్పించారని హోంమంత్రి అనిత అన్నారు.

# టీడీపీ ఆవిర్భావం తర్వాతే ఆడపడుచులకు గౌరవం

- జగన్ విధ్వంస పాలనతో రాష్ట్రానికి తీరని నష్టం
- పాలనా దక్షతతో తిరిగి గాడిలో పెడుతున్న సీఎం చంద్రబాబు
- జగన్ అనే భూతాన్ని తిరిగి రానివ్వకూడదు
- నర్సీపట్నం పర్యటనలో మంత్రి నిమ్మల

నర్సీపట్నం (చైతన్యరథం) తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతే రాష్ట్రంలో ఆడపడుచులకు గౌరవం దక్కిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ చిరంజీవిరావులతో కలిసి శనివారం పలు సీసీ రోడ్లను మంత్రి రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆనాడు ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చి గౌరవించగా, ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించారన్నారు. మహిళల ఆరోగ్యం కోసం దీపం పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. జగన్‌కి తలకాయ అయినా, మామిడికాయ అయినా ఒక్కటే, తొక్కించుకుంటూ పోతాడని నిమ్మల విమర్శించారు. మానవత్వం మచ్చుకైనా లేని వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. నాయకుడంటే రక్షించేవాడిలా ఉండాలి. జగన్‌లా చంపుకుంటూ పోయేవాడిలా ఉండకూడదని.. ఇలాంటి వాడు



రాజకీయాలకు అనర్హుడని స్పష్టం చేశారు. పిల్లలందరికీ మేనమామగా ఉంటాను అని చెప్పి, అధికారంలోకి వచ్చాక మోసం చేశాడన్నారు. అమ్మఒడి పథకం కేవలం ఇంట్లో ఒక్క పిల్లాడికే అమలు చేసి ద్రోహం చేశాడన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగానే ఇంట్లో ఎందరు పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తోందన్నారు. జగన్ 5 ఏళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేకపోతే, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని మంత్రి నిమ్మల వివరించారు.

### ప్రజలు బుద్ధిచెప్పినా మారని జగన్ తీరు

కూల్చివేతలతో పాలన మొదలెట్టిన విధ్వంసకారుడు జగన్ అని దుయ్యబట్టారు. ప్రజావేదికతో మొదలు పెట్టి అటు పోలవరం, అమరావతిని విధ్వంసం చేసి రాజధానిపై మూడు ముక్కలాట ఆడి అరాచకం సృష్టించాడన్నారు. జగన్ మొదటి సంవత్సర పాలన, కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనను ప్రజలు బేరీజు వేసుకుని ఈ ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. ప్రజలు చీదరించుకుని 11 సీట్లకు పరిమితం చేసినా.. బుద్ధి తెచ్చుకోకుండా మళ్లీ అధికారంలోకి వస్తే తలలు తీసేస్తాం, నరికేస్తాం అంటూ జగన్ హింసాత్మక భాష మాట్లాడుతున్నాడు. ఇందుకా ఆయన రాజకీయాల్లోకి వచ్చింది అని మంత్రి నిమ్మల ప్రశ్నించారు. 5 ఏళ్లు అధికారం ఇస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన తిరోగమనవాది జగన్ అని ధ్వజమెత్తారు. ప్రజలు అతని నైజాన్ని గుర్తించి విజ్ఞతతో కూటమిని గెలిపించడం ద్వారా రాష్ట్రానికి పెను ప్రమాదం తప్పిపోయిందన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రాన్ని బోడిగుండు చేసేవాడని మంత్రి రామానాయుడు అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో నా అఫిడవిట్‌లో ఒక్క కేసు కూడా లేదు. జగన్ పాలనలో పెట్టిన అక్రమ కేసులతో 2024 ఎన్నికల అఫిడవిట్‌లో 25 కేసులున్నట్లుగా చూపించాల్సి వచ్చిందన్నారు. జగన్ లాంటి భూతాన్ని సీసాలోపెట్టి మూతపెట్టాలి. లేదంటే రాష్ట్రాన్ని మింగేస్తాడని మంత్రి రామానాయుడు అన్నారు.

## నిర్దేశిత సమయానికి తాండవ అక్విడెక్ట్ పూర్తి

**- మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం**



తుని (చైతన్యరథం): కాకినాడ జిల్లా తుని దగ్గర పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల్లో ప్యాకేజీ -5 లో భాగంగా తాండవ అక్విడెక్ట్ నిర్మాణ పనులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం పరిశీలించారు. అధికారులు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడి అక్విడెక్ట్ పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు

# లిక్కర్ స్కాం.. వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్

విజయవాడ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాస్టర్ మైండ్‌గా వ్యవహరించిన వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టయ్యారు. ఈ కేసులో ఏ4గా ఉన్న ఆయనను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. విజయవాడలోని సిట్ కార్యాలయంలో శనివారం సుమారు 7 గంటలపాటు విచారించిన అనంతరం ఎంపీని సిట్ అరెస్ట్ చేసింది. అరెస్ట్ సమాచారాన్ని ఆయన కుటుంబ సభ్యులకు సిట్ అధికారులు తెలియజేశారు.

అంతకు ముందు విచారణలో లిక్కర్ పాలసీ రూపకల్పన, డొల్ల కంపెనీలకు ముడుపుల సరఫరా తదితర అంశాలపై మిథున్‌రెడ్డిని సిట్ ప్రశ్నించింది. ఎవరెవరితో ప్రైవేట్ సమావేశాలు నిర్వహించారనేదానిపై ఆరా తీసింది. డొల్ల కంపెనీల నుంచి సొమ్మును అంతిమ లబ్ధిదారుకి చేర్చిన విధానంపై సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.

రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు సిట్ గుర్తించింది. ఈ కుంభకోణానికి వ్యూహరచన, అమలులో మిథున్‌రెడ్డి 'మాస్టర్ మైండ్' అంటూ సాక్షులు వాంగ్మూలం ఇచ్చారని, అందుకు ఆధారాలు లభించాయని సిట్ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్ ను తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

ఇలా ఉండగా, 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.3,200 కోట్ల లిక్కర్ స్కామ్ అక్రమాలకు సంబంధించి ఎంపీ మిథున్ రెడ్డితో కలిపి ఇప్పటివరకూ 12 మందిని సిట్ అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకూ మొత్తం 33 మందిపై ఆరోపణలు ఉండగా, దర్యాప్తు కొనసాగుతున్నందున త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని



తెలుస్తోంది.

### ఛార్జ్‌షీట్ దాఖలు

వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) శనివారం ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 300 పేజీలతో ప్రిలిమినరీ ఛార్జ్ షీట్‌ను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించారు. దీనితో పాటు వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను జతచేశారు. మొత్తం రూ.62 కోట్లు సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 268 మంది సాక్షులను విచారించినట్లు వెల్లడించారు. 11 మంది వాంగ్మూలాలు, రిమాండ్ రిపోర్టులు, ఇతర పత్రాలను దీనికి జతచేశారు.

వివిధ బ్యాంకులు, ఆస్పత్రులు, బంగారం షాపులు, రియల్ ఎస్టేట్ కంపెనీల్లో పెట్టుబడుల వివరాలకు సంబంధించిన వాంగ్మూలాలను కూడా ఛార్జ్‌షీట్‌లో సిట్ పొందుపరిచింది. వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి పేరు దీనిలో ఉన్నప్పటికీ ఆయన పాత్రను అధికారులు పేర్కొనలేదు. మద్యం ముడుపులు షెల్ కంపెనీల ద్వారా రావడం, బ్లాక్‌ను వైట్‌గా మార్చడం తదితర అంశాలను వెల్లడించింది. 20 రోజుల్లో మరో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని సిట్ తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉందని.. త్వరలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా విజయనగరం

- ప్రజలకు అవగాహన కల్పిద్దాం
- హెూంమంత్రి వంగలపూడి అనిత
- స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ
- పారిశుధ్య కార్మికులకు సన్మానం

విజయనగరం (చైతన్యరథం): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గంటస్తంభం నుంచి బాలాజీ జంక్షన్ వరకు శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ప్రతి మూడో శని వారం ఈ కార్యక్రమం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్, నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య, డీసీఎంఎస్ చైర్మన్ గొంపకృష్ణ హాజరయ్యారు. పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్లాస్టిక్ వాడకం అనేది దైనందిన జీవితంలో ఒక భాగం అయింది. ప్లాస్టిక్‌ను ఉపయోగించి, రోగాలును మనమే తీసుకొచ్చుకుం టున్నాం. గత ప్రభుత్వంలో చెత్త మీద పన్ను వేశారు. చెత్త నుంచి సంపద సృష్టించారు సీఎం చంద్రబాబు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించండి. విజయనగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరం గా మార్చుదాం. ప్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన కల్పించి దశల వారీగా మార్చేద్దాం. ఇంటితో పాటు పరిసరాలను కూడా ప్రజలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు.




# అంతర్జాతీయ క్రీడావేదికగా విశాఖ

- ఏపీలో క్రీడాభివృద్ధికి చంద్రబాబు కృషి
- క్రీడాకారుల విషయంలో రాజీపడేది లేదు
- ఒలింపిక్స్ స్థాయి సౌకర్యాలు అవసరం
- ఆగస్టులో న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ పోటీల ప్రారంభం

విశాఖపట్టణం (చైతన్యరథం): అంతర్జాతీయ క్రీడల నిర్వహణ కు విశాఖపట్టణం అనుకూలం.. నగరాన్ని అత్యుత్తమ ప్రమాణాలతో అంతర్జాతీయ క్రీడావేదికగా తీర్చిదిద్దుతామని శాప్‌చైర్మన్ అని మిని రవినాయుడు పేర్కొన్నారు. స్థానిక జీవీఎంసీ అక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన 10వ ఏపీ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలను వెస్ట్ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు(గణబాబు)తో కలిసి శనివారం ప్రారంభించారు. తొలుత వివిధ జిల్లాల నుంచి వచ్చిన స్పోర్ట్స్ టీమ్‌లు మార్చ్ పాస్ట్ నిర్వహించారు. అనంతరం శాప్ డైరెక్టర్లు, అక్వాటిక్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పావురాలను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్‌చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఏపీలో క్రీడాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలు అభి వృద్ధి చెందాయంటే ఆనాడు ఆయన చేసిన అభివృద్ధే కారణమ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్విమ్మింగ్ పూల్స్ అన్ని మున్సిపాలిటీలు, అర్బన్ అథారిటీ పరిధిలో ఉన్నాయని, స్విమ్మింగ్ పూల్స్ నిర్వహణ విషయంలో సంబంధిత శాఖలు సమర్థవంతంగా పనిచేయాల న్నారు. దీనిపై ఏపీ స్పోర్ట్స్ అథారిటీ కూడా ప్రత్యేక దృష్టి సారి స్తుందన్నారు. క్రీడలు, క్రీడాకారుల విషయంలో శాప్ రాజీపడే ప్రసక్తే లేదని, క్రీడాకారులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై తగిన చర్యలు




తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని క్రీడలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తుందని వివరించారు. పీ-3, పీ-4 విధానంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తులు, వ్యాపారవేత్తలు, దాతలు ముందు కొచ్చి క్రీడాసదుపాయాలకు కల్పనకు సహకరించాలని కోరారు. దీనికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, శాప్ నుంచి సంపూర్ణ సహకారం, ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని వివరించారు.

**మెగా క్రీడా వేదికగా విశాఖను తీర్చిద్దుతాం**

రాష్ట్రంలోనే క్రీడలకు విశాఖపట్టణం పెద్దపీట వేస్తుందని, జాతీయ, ఏషియన్, అంతర్జాతీయ క్రీడలను సైతం నిర్వహించు కునేందుకు అనుగుణంగా మెగా క్రీడా వేదికగా తీర్చిదిద్దుతామని వెస్ట్ ఎమ్మెల్యే పీజీవీఆర్.నాయుడు(గణబాబు) తెలిపారు. అంతర్జా తీయ పోటీల నిర్వహణకు విశాఖ అనుకూలంగా ఉంటుందని, విశాఖలోనూ ఒలింపిక్స్ స్థాయి క్రీడాసదుపాయాలు కల్పించేం దుకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతిపాదించాలని కోరారు. 32 క్రీడలకు 8 క్రీడలకు విశాఖపట్టణం వేదికగా నిలు స్తుందన్నారు. ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు సైతం ఇక్క డ అనేకమంది ఉన్నారన్నారు. 2027లో విశాఖపట్టణంలో ఏషి యన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించ నున్నారని, దానికి అనుగుణంగా క్రీడాసదుపాయాలు కల్పిం చేందుకు శాప్, వీఎంఆర్‌డీఏ కృషి చేస్తుందన్నారు. అనంతరం విశాఖపట్టణంలోని పాండురంగాపురంలో ఆధునికరిస్తున్న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాలు పనులను శాప్ ఛైర్మన్ రవినా యుడు శనివారం పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచిం చారు.

**పోస్టర్ ఆవిష్కరణ**

ఆగస్టు 15, 16 తేదీల్లో వైజాగ్‌లో నిర్వహించనున్న "న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్ వైజాగ్" పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు రవినాయుడు ఆవిష్క రించారు. విశాఖ పట్టణంలోని అక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది.

**కరణం మల్లీశ్వరిని కలిసిన శాప్ చైర్మన్**

రిటైర్డ్ ఇండియన్ వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరిని విశాఖ పట్టణంలోని ఓ హెూటల్‌లో శాప్‌చైర్మన్ రవినాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో వెయిట్ లిఫ్టింగ్ అకాడ మీని స్థాపించాలని, దానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆమె కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో శాప్ డైరెక్టర్లు పి.బి.వి.ఎస్.ఎన్.బుచ్చిరాజు, కొవ్వాసు జగదీశ్వరి, ఎమ్.డి.రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్రైనేజీ కట్టల ధ్వంసం

- ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు
- ప్రజావినతుల్లో చుండూరు వాసి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పంచుమర్తి అనురాధ

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమానికి శనివారం అర్జీదారులు వివిధ సమస్యలపై తరలివచ్చారు. శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్‌లు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

తమ పొలం వద్ద తుంగభద్ర డ్రైనేజీ కట్టలను ధ్వంసం చేసి ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారని బాపట్ల జిల్లా చుండూ రు మండలానికి చెందిన అంబటి అంకమ్మ ఫిర్యాదు చేసింది. ఈ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరింది.

కోడూరు మండలం విశ్వనాథపురం గ్రామంలోని తమ పొలం పక్కన ఉన్న డొంక బోదెను వైశెట్టి నాగణేశ్వరరావు పూడ్చి వేసి పొలం నుంచి మురుగు నీరు, వర్షపు నీరు పోకుండా అడ్డుకుంటున్నాడని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన బాదర్ల రోజా ఫిర్యాదు చేశారు. దయ చేసి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని జేసీ ఆదేశం చినా తహసీల్దారు ఆఫీసు అధికారులు పట్టించుకోవడంలేదని కర్నూలు జిల్లా కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామానికి చెందిన కృష్ణుడు



ఫిర్యాదు చేశారు.

వీటితో పాటు పలువురు రేషన్‌కార్డు సమస్యలు, పింఛన్ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. మరికొందరు ఇళ్ల కోసం, ఇంటి స్థలాల కోసం వినతులు అందజేశారు.





# అప్పన్న సన్నిధిలో అశోక్‌గజపతి



సింహాచలం (చైతన్యరథం): గవర్నర్‌గా రాజ్యాంగాన్ని గౌరవించాలంటే ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. గోవా గవర్నర్‌గా యమితులైన నేపథ్యంలో ఆయన కుటుంబ సమేతంగా శుక్రవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. విలేకరులతో మాట్లాడుతూ... 1978లో తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికైన నేపథ్యంలో అప్పన్నస్వామిని దర్శించుకుని అసెంబ్లీకి వెళ్లానని.. ఇప్పుడు అదే మాదిరి రాజ్యాంగబద్ధ పదవిని చేపట్టే ముందు స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. తొలుత అశోక్ గజపతిరాజు దంపతులు, వీరి కుమార్తె, ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు ఈవో వేంద్ర త్రినాథరావు తదితరులు ఘనస్వాగతం పలికారు.

# రెండు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు



అమరావతి (చైతన్యరథం): ఏపీలో రానున్న రెండు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెట్లు, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద ఎవరూ నిలబడరాదని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:** ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన ప్రస్తుత తరుణంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ సూచించారు. అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. వరదలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

ప్రాణ, పశు నష్టం జరగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడితే, వెంటనే సాధారణ స్థితికి తెచ్చేందుకు అవసరమైన సామగ్రి ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. చెట్లు విరిగి రోడ్లపై పడితే తక్షణమే వాటిని తొలగించాలని పేర్కొన్నారు. వీటితో పాటు నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది అందుబాటులో ఉండాలని వివరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తహసీల్దార్ కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అమరావతి రైల్వే లైన్ ఏర్పాటుకు భూసేకరణ

**● రైతులకు నోటీసులు అందించిన గుంటూరు జిల్లా సబ్ కలెక్టర్**



అమరావతి (చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతిలో రైల్వే లైన్ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. తొలి దశలో 27 కిలో మీటర్ల మేర పనులు చేపడుతున్నారు. ఇప్పటికే 12 గ్రామాల పరిధిలో రైల్వే లైన్ వెంబడి మార్కింగ్ కూడా వేశారు. ఈ మేరకు రైతుల నుంచి భూమి తీసుకునేందుకు అధికారులు కసరత్తులు చేపట్టారు. కొప్పరావూరులో రైల్వే లైన్ ఏర్పాటుపై దూకుడు పెంచారు. మొత్తం కొప్పరావూరులో 2.57 కిలో మీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 27 ఎకరాల 43 సెంట్లు సేకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామంలో భూసేకరణ చేయనున్నారు. ఇందుకోసం రైతులకు నోటీసులు జారీ చేశారు. భూసేకరణపై అభ్యంతరాలుంటే తెలపాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 22న 3 గంటలకు ధ్రువపత్రాలు తీసుకురావాలని రైతులకు గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజ సూచించారు. అమరావతి మీదుగా ఎర్రుపాలెం- నంబూరు మధ్య చేపడుతున్న కొత్త రైల్వే లైన్ పనులు నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. 56 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు 2 వేల 545 కోట్లు వ్యయమవుతుందని అంచనా. ఈ రైల్వే లైన్ కోసం 8 మండలాల్లోని 22 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



కర్నూలు మండలం నిడ్జూర్ గ్రామంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



పత్తికొండలో అంగనవాడీ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు



కొవ్వూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు



రాజమహేంద్రవరంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి



ఉయ్యూరు పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



ఆదోనిలో టీడీపీ ఇన్‌ఛార్జ్ మీనాక్షినాయుడు తొలి అడుగు కార్యక్రమం



మంగళగిరిలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి



నందిగామలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు



దర్శి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన గొట్టిపాటి లక్ష్మీ



కందుకూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కోవూరులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



చిలకలూరిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



పెనుకొండలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి సవిత



అవుకు మండలంలో శివవరం గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి



కనిగిరిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముక్కు



అనపర్తిలో టీడీపీ యువనాయకుడు తొలిఅడుగు ప్రచారం



పెడనలో పర్యటిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

# గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగింది

●వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): ఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి వర్యులు పాల్గొన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం విజయాలను ప్రజలకు తెలియ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు బూత్ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును చేసిన మంచిని ప్రజలకు వివరించిన మంత్రి వర్యులు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మద్యం పేరుతో రూ.3600 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఐదేళ్ల పాలనలో ఒక పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదని చెప్పారు. 11 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. మద్యం తయారీ నుంచి అమ్మినంతవరకు జగన్మోహన్ రెడ్డి దోచుకున్నారని ఆరోపించారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ఐదేళ్లపాటు గాలికి వదిలేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం రూ.12500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే హామీలను అమలు చేశామని అన్నారు. పింఛన్ రూ.4 వేలు చేయడం జరిగిందని, దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసేమియా బాధితులకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం కలిగిన వారికి రూ.15 వేలు పెంచడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకున్నామని, మరి కొద్ది రోజుల్లో నియామకాలు చేపడతామని చెప్పారు.

**త్వరలో అన్న దాత సుఖీభవ పథకం అమలు**

సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ కింద రైతులకు కేంద్రం రూ.6 వేలు, రాష్ట్రం రూ.14 వేలు కలిపి రూ.20 వేలు పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథ కం ద్వారా త్వరలో రైతుల ఖాతాల్లో జమ చేయనున్నామని తెలిపారు. అర్హులైన రైతులను గుర్తించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కలిపి మూడు విడతల్లో రూ. 20 వేలు జమ చేస్తామని తెలిపారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర్య దినోత్స వం ఆగస్టు 15న 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' అమలు చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మణిదీప్‌వర్మకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి అభినందనలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): జేఈఈ అడ్వాన్స్ ఓపెన్ కేటగిరిలో ఆలిండియా స్థాయిలో 386వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్‌లో 21వ ర్యాంకు సాధించిన ముదునూరి మణిదీప్‌వర్మను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అభినందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గాదాలమ్మ నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి మణిదీప్‌వర్మను శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే మణిదీప్‌వర్మ తల్లిదండ్రులు ముదునూరి శ్రీనివాసరాజు, మాధవీ ఝాన్సీలను కూడా అభినందించారు. ఇంగా బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ముంబైయి ఐఐటీలో సీఎస్ఈ సీటు సాధించడం, కంప్యూటర్ ఇంజనీర్ కావడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా మణిదీప్‌వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ చొప్పెల్ల వీరభద్రరావు, కూటమి నాయకులు వాసిరెడ్డి బాబి, మహ్మద్ ఖాన్, అప్పారావు, బాలు, శ్రీనివాస్, ఉమామహేశ్వరి, బొర్రా చిన్ని, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా : యార్లగడ్డ



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం ఏజెండాగా పనిచేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ఎనికెపాడు గ్రామంలోని ఎస్ఆర్కె ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం సాయంత్రం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, అర్జీలు స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు పంపించి వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో ప్రజావేదికలు ఏర్పాటుచేసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్నవరం నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ అంశంలో ఇప్పటికే ప్రభుత్వంతో మాట్లాడానని త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని యార్లగడ్డ హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. మల్లవల్లి, వీరపనేని గూడెం పారిశ్రామిక వాడల్లో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రోత్సాహాల వల్ల హైటెక్ సిటీలోను పెద్దసంఖ్యలో ఐటీ సంస్థలు వస్తున్నాయని తద్వారా ఐటీ చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు గొద్దల చిన్న రామారావు, రాష్ట్ర నాయకులు గుడవల్లి నరసయ్య, పొదిలి లలిత, కోనేరు సందీప్, సర్నాల బాలాజీ, పరుచూరి నరేష్, నాభిగాని కొండ, నెక్కలి శ్రీదేవి, జనసేన నాయకులు పొదిలి దుర్గారావు పాల్గొన్నారు.

# ప్రజా సహకారంతో సుస్థిర పాలన : బడేటి చంటి

ఏలూరు (చైతన్యరథం): ప్రజాసహకారంతో సుస్థిర పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏలూరు 39వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం కనిపిస్తుందన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అర్హులందరికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నా మన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు అవగాహన పెంచుకుని వారికి రావాల్సిన హక్కులను సాధించుకోవాలన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఈడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారథి, డిప్యూటీ మేయర్ పుప్పు ఉమామహేశ్వరరావు, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, పలివెల లవకిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు మొదటి వారం నుంచి సాగర్ నీటి విడుదల: చీఫ్ విప్ జీవీ

●పల్నాడు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): సాగర్ ఆయకట్టు కింద రైతులు అందరికీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మె ల్యే జీవీ ఆంజనేయులు శుభవార్త చెప్పారు. ఆగస్టు మొదటి వారం నుంచే నీటి విడుదలకు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, కలెక్టర్, అధికారులు అందరితో కలసి సమీక్షా సమావేశంలో నిర్ణయించి ప్రభుత్వానికి సిఫార్సు చేశామని వెల్లడించారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఈమేరకు సాగు నీటి సలహామండలి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ పి.అరుణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని 4.48 లక్షల మంది రైతుల ప్రయోజనాలను కాపాడేలా సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులు, రైతుల సమస్యలు, ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి విడుదల ప్రణాళిక తదితర అంశాలపై అందరు అభిప్రాయాలు పంచుకున్నారు. ముఖ్యంగా కాల్వల ఆధునీకరణ, నీటిపారుదల వ్యవస్థలో మెరుగుదల, ఆయకట్టు రైతులకు సకాలంలో నీటిని అందించడం వంటి విషయాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆయకట్టులో ప్రతి చివరి ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే పాలన సాగుతోందన్నారు. మరో 10, 15రోజుల్లో సాగర్ నిండే శుభసూచకలు కనిపిస్తున్నాయని, ఇది చాలా మంచివిషయంగా పేర్కొన్నారు. అందుకే ఆగస్టు మొదటి వారం నుంచి సాగర్ నీటి విడుదల చేయాలని సంఘం సమావేశంలో సిఫార్సు చేస్తూ.. పల్నాడు జిల్లా తరపున ప్రభుత్వా నికి నివేదిస్తున్నామన్నారు. అయిదేళ్ల వైకాపా ప్రభుత్వంలో కాల్వలు కూడా బాగు చేయలేదన్న జీవీ కనీసం తట్ట మట్టి పూడిక తీయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్, మేజర్ కాల్వలను అలా వదిలేయడం బాధాకరమని. సాగునీటి ప్రాజెక్టులపై వారి నిర్లక్ష్యధోరణికి అది నిదర్శనం అన్నారు. పులిచింతల, గుండ్లకమ్మ డ్యామ్ గేట్లు కొట్టుకునిపోతే కనీసం చీమకుట్టినట్లు లేకపో యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వం రాగానే రూ.340కోట్లతో ఎన్నెస్సీ మేజర్, మైనర్ కాల్వలు, గేట్లు మరమ్మతులు, పూడిక, తూటాకు తీత చేపట్టామని, చివరి భూములకు కూడా నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతులకు అండగా ఉండే ప్రభుత్వంతోనే ఇది సాధ్యమవుతోందన్న జీవీ ప్రతి రైతు ఆనందంగా ఉండి, ఆర్థిక ప్రగతి సాధించాలనే లక్ష్యంతోనే పని చేస్తున్నామని తెలిపారు. బర్లీపొగాకు విషయంలో ఒప్పందాలు లేకుండా సాగు వద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. పండ్ల తోటలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం కేటాయింపులో ప్రత్తిపాటి ప్రత్యేక శ్రద్ధ చూపారు : బార్ అసోసియేషన్



చిలకలూరిపేట (చైతన్యరథం): కొన్నేళ్లు గా పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ సమస్యను మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిష్కరించారని, కోర్టు భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయించారని స్థానిక బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలిపింది. శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిసిన అసోసియేషన్ సభ్యులు.. ఆయన్ని సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక కోర్టు భవనం నిర్మాణానికి సరైన స్థలంకావాలని తాము కోరిన వెంటనే ప్రత్తిపాటి స్పందించారని, వెంటనే అధికారులకు ఆదేశాలిచ్చారని సభ్యులు తెలిపారు. ఒకానొక సందర్భంలో ఆయనే స్వయంగా అధికారులతో కలిసి కొన్ని స్థలాలు పరిశీలించి, తమను కూడా చూడాలని చెప్పారన్నారు. ఎట్టకేలకు నరసరావుపేట రోడ్డులోని గంగమ్మ తల్లి దేవస్థానం పక్కన, సర్వేనెంబర్ 186లో గల 41 సెంట్ల ప్రభుత్వభూమిని కోర్టు భవనాల సముదాయ నిర్మాణానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియచేసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.

# నిత్యం ప్రజలతోనే కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం
- అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం
- 3వ డివిజన్ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లోని గుణదల పాత పంచాయితీ కార్యాలయం ఏరియాలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం జరిగింది. విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు తీరు గురించి తెలుసుకోడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో ఏమైనా చిన్నపాటి పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని మరింతగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం కూటమి నాయకులు ప్రజలతోనే ఉంటున్నారని చెప్పారు. ఈ నెల 21వ తేది నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంపీలకు దిశానిర్దేశం చేశారని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలో ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతోందని చెప్పారు. పోలింగ్ బూత్‌ల వారిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, చేసిన అభివృద్ధి గురించి కరపత్రాలను అందచేసి వివరిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో తాము చాలా సంతోషంగా ఉన్నామని ప్రజలు తమకు చెబుతున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన సూపర్‌సిక్స్ పథకాలు అన్నీ దాదాపుగా అమలు చేశామని చెప్పారు. వచ్చే నెల15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై ప్రజా స్పందన భేష్

## : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలోని 27..4..5 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆత్మీయ పలకరింపుల మధ్య శనివారం ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికి వెళుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. తమ ప్రాంతాల్లో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజక వర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగా క్షేమాలు తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికే చాలా అమలు చేశామని మిగిలిన హామీలు త్వరలోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరాలను ప్రజలే మాకు చెబుతుండటం ఆనందదాయకమన్నారు. రానున్న నాలుగేళ్లలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఎమ్మెల్యే రాము అన్నారు.

# గుంటూరు నందివెలుగు ఆర్ఓబికి అబ్దుల్ కలాం పేరు ఖరారు

- ఆర్ఓబి పునః ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): "ఈ బ్రిడ్జ్ కేవలం కనెక్టివిటీకి కాదు. గుంటూరు అభివృద్ధికి పునాది. ప్రజల నమ్మకానికి, నాయకుల పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం. అలాంటి ఈ ఆర్‌ఓబికి ప్రజల నుంచి ఎనలేని మన్ననలు గౌరవం పొందిన కలాం పేరు మీద అబ్దుల్ కలాం నంది వెలుగు బ్రిడ్జ్"గా కృతనిశ్చయంతో నామకరణం చేస్తున్నాం." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. శనివారం గుంటూరు నగరంలోని నందివెలుగు ఆర్ఓబి పునః ప్రారంభ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "2014లోనే రూ.31 కోట్లతో బ్రిడ్జ్‌కు టీడీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, రాష్ట్ర వాటాలో రూ.8కోట్లు ఇవ్వకపోవడంతో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఈ నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. ఎంపీగా బాధ్యత తీసుకున్న తర్వాత నేను ప్రతి వారం రాష్ట్ర అధికారులతో సమీక్షలు నిర్వహించడం జరిగింది. పాత కాంట్రాక్టర్‌కు రూ.10కోట్లు చెల్లించడంతో పాటు, కొత్త ఎస్టిమేట్లను కేంద్రానికి సమర్పించాం. సాధారణంగా 2 సంవత్సరాలు పట్టే టెండర్ ప్రక్రియను కేవలం 6 నెలల్లోనే పూర్తి చేయగలిగాం. ఇది మన ప్రభుత్వపు వేగవంతమైన పనితనానికి ఉదాహరణ. గుంటూరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా – అభివృద్ధికి అనువైన చర్యలు తీసుకుంటున్నాం." అని పెమ్మసాని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో నందివెలుగు ఆర్‌ఓబీని ఏమాత్రం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు కృషి చేసిందన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఇటుక కూడా పెట్టని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలి. ఎంపీగా పెమ్మసాని బాధ్యత తీసుకున్న వెంటనే చర్యలకు నాంది పలికారని, వచ్చే ఎనిమిది నెలల్లో బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజక కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన



గుంటూరు (చైతన్యరథం): స్థానిక 45వ డివిజన్‌లో రజక కమ్యూనిటీ హాల్‌కు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం శంకుస్థాపన చేశారు. 50 లక్షలతో కొరిటపాడు మహాప్రస్థానం నుండి ముత్యాలరెడ్డినగర్ మెయిన్‌రోడ్ వరకు దెబ్బతిన్న భాగానికి సీసీ రిటైనింగ్ వాల్ మరియు సీసీ రోడ్డు, అదేవిధంగా రూ.21.50 లక్షలతో గౌతమి నగర్ 6వ లైన్‌లో రజక కాలనీ కమ్యూనిటీ హాల్ భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు.

# ప్లాస్టిక్ వాడకండి... నిషేధించండి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించి నిషేధించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. "స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర" లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం కార్యక్రమం నూజెండ్లలో శనివారం ఎండిఓ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్పు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, వాతావరణ మార్పుకు దోహదం చేస్తాయని, కాబట్టి పర్యావరణాన్ని రక్షించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పూర్తిగా నిషేధించాలని ప్రజలను ఆయన కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు మరియు గాలిని కలుషితం చేస్తాయని, ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వలన గ్రీన్ హౌస్ వాయువులు విడుదలై వాతావరణ మార్పుకు కారణం అవుతాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను వాడకం ప్రజలు మానివేయాలని, బదులుగా జ్యూట్ కవర్లు, గుడ్డ సంచులు పర్యావరణ అనుకూలమైన వాటిని వాడాలని సూచించారు. ప్లాస్టిక్ విస్తరలలో భోజనాలు చేయరాదని, ప్లాస్టిక్ గ్లాసుల్లో టీలు వేడి పదార్థాలు తీసుకోరాదని దాని వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణానికి, మానవాళికి పెను ప్రమాదమైన ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు వెంటనే నిషేధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థలో రైతులకే అత్యంత ప్రాధాన్యం

- రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. ప్రమాణ స్వీకారోత్సవంలో వెల్లడించిన ప్రజా ప్రతినిధులు, ఎన్.డి.ఎ. కూటమి నాయకులు



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని శ్రీ నేతాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్.) నూతన ఛైర్మన్‌గా కనకవల్లి శేషగిరిరావు, డైరెక్టర్లుగా సముద్రాల వరప్రసాద్, గండి శ్రీనివాసరావులు ఈరోజు సాయంత్రం సహకార భవనంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకుల సమక్షంలో వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం కమ్యూనిటీ హాలులో నూతన పాలకవర్గ సభ్యులకు పండగ వాతావరణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ తదితరులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలోను, ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలోను రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయటం జరిగిందని రంగన్నగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎంతోమంది దాతలు, పనిచేసిన అధ్యక్షుల సమర్థతతో అభివృద్ధిలో అగ్రభాగాన వుందని దీన్ని టర్నోవర్ పెంచి బాపులపాడు మండలంలోనే ప్రథమ స్థానానికి తీసుకువెళ్ళాలని నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ సభలో ఛైర్మన్, నూతన డైరెక్టర్లను ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# మార్కాపురం సర్వజనాసుపత్రి సమస్యలకు పరిష్కారం



**మంత్రి డాక్టర్ డోలా, కలెక్టర్ అన్సారియా వెల్లడి**

మార్కాపురం, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల మరుగునపడిన ఐసీయూ విభాగాన్ని ప్రభుత్వం పునరుద్ధరించింది. నూతనంగా ఏర్పాటు చేసిన ఐసీయూ విభాగాన్ని థైరాయిడ్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఆధునిక మెషిన్‌ను మంత్రి డోలా వీరాంజనేయులు, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డాక్టర్ల కొరతపై చర్చ జరిగింది. డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి డాక్టర్‌ను సంప్రదించి తెలుసుకున్నారు. ఈ సమస్యలను కలెక్టర్ కలిసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారాలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్లే చెరువు గట్టు రహదారి గుంతల మయమై ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని మంత్రిని ప్రజలు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి రోడ్లు, భవనాల శాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన రహదారిని మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి



**- పేదల సొంతింటి కల సాకారం చేస్తా, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

కోవూరు, (చైతన్యరథం): కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో పర్యటించారు. స్థానిక టిడిపి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ యిచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో నేరుగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా అక్రమంగా తవ్విన గ్రావెల్ భారీ వాహనాలలో తరలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ధ్వంసం చేశారన్నారు. భావితరాల బంగారు భవిషత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల ఆమె ప్రజలకు వివరించారు. గ్రామీణ సమస్యలపై స్థానిక నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆమె నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, మురళి, ఓగు నాగేశ్వర రావు, విజయ రాఘవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య కారక ప్లాస్టిక్ వినియోగానికి చరమగీతం

**- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**దశాబ్దాలుగా కాలువల్లో ఉన్న పూడిక, చెట్లు తొలగింపు**

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ' అవగాహనా ర్యాలీ, మానవహారం**

కనిగిరి, (చైతన్యరథం0: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పల్లెలు, పట్టణాలను స్వచ్ఛందంగా అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కనిగిరిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వివిధ శాఖ అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం సెంటర్ వద్ద నుండి కొత్తూరు అభయాంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ కొనసాగింది.

అనంతరం అక్కడే మానవహారం నిర్వహించి, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజా ప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి నెల మూడో శనివారం ఒక్కో నినాదంతో ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అక్కడే హైవే రోడ్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కనిగిరి బీ పామూరు రోడ్డులో రహదారులకు ఇరువైపులా దశాబ్దాలుగా పూడిపోయిన డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాలను జేసీబీలు, ట్రాక్టర్ల ద్వారా ఎమ్మెల్యే స్వయంగా దగ్గరుండి పూడిక తీత పనులను చేపట్టారు. కనిగిరి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకానికి స్వస్థి పలకాలి

ఒంగోలు, (చైతన్యరథం): ప్లాస్టిక్ వాడకానికి స్వస్థిపలకాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులు, నాయకులు, గ్రామస్తులు ప్లకార్డులు ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఒంగోలు నగరంలోని మున్సిపల్ కార్యాలయం నుండి ట్రంక్ రోడ్డు మీదగా అద్దంకి బస్ స్టాండ్ వరకు అవగాహన ర్యాలీలో జాయింట్ కలెక్టర్, శాసనసభ్యులు బిన్ విజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ రావు. ర్యాలీ మధ్య మధ్యలో ప్రతి షాప్ ని సందర్శిస్తూ షాప్ యజమానులకు ప్లాస్టిక్ వాడకంవల్ల వచ్చే అనర్థాలు గురించి వివరిస్తూ ప్రతి షాప్ యజమాని ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు అమ్మకూడదని నగరపాల సంస్థను ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా నిలిపేందుకు ప్రజలు



అందరూ షాపుల యజమానులు సహకరించాలని జనార్దన్ తెలియజేసారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలకు బదులు బయోడిగ్రేడబుల్ వస్తువుల్ని ఎలా వాడాలో నగరపాల సంస్థ ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పుంగనూరులో ఇంటింటికీ టీడీపీ



పుంగనూరు, (చైతన్యరథం): పులిచర్ల మండలం కొత్తపేట, దిగువమూర్తి వారి పల్లిలో సుపరిపాలనకు తొలి అడుగు....ఇంటింటికీ మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా బాబురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా బాబురెడ్డికి ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను మరియు రాష్ట్రంలో చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని అప్పటికప్పుడు సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా దోర్నాల పట్టణంలో అధికారులతో ర్యాలీలో పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు

# రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**సుపరిపాలన తొలి అడుగులో మంత్రి సవిత, పాల్గొన్న ఎమ్మెల్యే సిందూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి**

నల్లమాడ, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు



.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంని తెలిపారు.ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లపై ప్రజలు సంతోషంగా ఉన్నారు. మా పెద్ద కొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారని వృద్ధులంటున్నారన్నారు.ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా వృద్ధులకు 4,000 వేల పెన్షన్ అందచేస్తున్నామని వికలాంగులకు 3000 పెన్షన్ ని 6000 అందిస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే అందజేస్తున్నామన్నారు.. దీపం 2 పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందచేస్తున్నమని, తల్లికి వందనం కింద సుమారు పదివేల కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులు ఖాతాలో జమ చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేశామని అదే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి నిరుపేదల పొట్ట నింపుతున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షకు పైగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందిస్తున్న మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గోకులం షెడ్లు నిర్మాణం పూర్తి చేశామని అదేవిధంగా ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బీటీ రోడ్లు సిసి రోడ్లు కూడా పూర్తి చేశామన్నారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు జిల్లా అవుకు మండలంలో శివవరం గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేసిన మంత్రి బీసీ జనార్ధనరెడ్డి

# కల్తీ విత్తనాలను అరికట్టండి

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, (చైతన్యరథం): వ్యవసాయ అధికారులు శ్రీనివాసరావు, బాలాజీ నాయక్, అనురాధ దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని ఆమె నివాసంలో శనివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందే లక్ష్యంతో పొగాకు, మిర్చి, మామిడి, అపరాల రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని చర్యలను తీసుకోవడం జరిగింది. పొగాకు రైతులను ఆదుకునేందుకు బర్లి పొగాకును కొనేందుకు 150 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ కూడా అందజేసింది. ఇలా రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా మన కూటమి ప్రభుత్వం పాలన సాగుతుంది. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించే పంటలకు తగిన సూచనలు వ్యవసాయ అధికారులు అందజేయాలి, కల్తీ విత్తనాలను నివారించాలి. పురుగుమందులు, ఎరువులు అధిక ధరలకు అమ్మకుండా కట్టడి చేయాలి. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కఠినంగా వ్యవహరించాలి. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం, ప్రజల బాగోగులు కోసం మన పాలకులు పడుతున్న తపన చూస్తున్నాం. అదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం పనిచేయాలని ఆమె కోరారు.



# ప్లాస్టిక్ వాడకం.. ప్రాణాంతకం

కందుకూరు, (చైతరన్యరథం): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పేపర్, జ్యూట్ బ్యాగులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కందుకూరు పట్టణం లోని వాసవి కళ్యాణ మండపం వద్ద "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వాసవి కళ్యాణ మండపం వద్ద నుండి ప్లాస్టిక్ వద్దు %-% పేపర్ బ్యాగ్ లు ముద్దు నినాదాలతో ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ ర్యాలీలో మున్సిపల్ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు ప్రతి నెలలో మూడో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. ఎమ్మెల్యే స్థానికులకు స్వయంగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ముందుగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, కొత్త నరేంద్ర మురారిశెట్టి వెంకట సుబ్బారావు, కోట నరసింహం, చక్కా కేశవ్, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, అవినాష్ ఉమామహేశ్వరరావు, శ్రీకాంత్, కాకుమాని ప్రవీణ్, ఇన్నమూరి నరసింహం, పాదర్తి నారాయణ, ముచ్చు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, సంగా పాండురంగారావు, అత్తంటి శ్రీహరి నాయుడు, జియావుద్దీన్ తదితర నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.








# ఏ ఊరెళ్ళినా మేము చేసిన అభివృద్ధి కనిపిస్తుంది

**మీరు చెప్పుకోవడానికి మచ్చుకైనా ఉందా? వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూటి ప్రశ్న,**

**రూరల్ మండలంలో సుపరిపాలన హుషారుగా తొలి అడుగు**

రాప్తాడు, (చైతన్యరథం): మేము అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి, బీసీ కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మతో కలసి ఆమె పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు, ఆదోని కృష్ణమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి.. అందకపోతే కారణాలేంటి వంటి అంశాలను తెలుసుకుంటూ వారు ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలుపై అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా కాలనీలో వాటర్ ట్యాంక్ వేస్టేజ్ మీరు రోడ్లమీదకు చేరి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఏడాది కాలంలో ఒక్క చిన్నంపల్లి గ్రామంలో 2.60లక్షలతో రెండు గోకులం షెడ్లు, 4.49లక్షలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. 202మందికి కోటి 13లక్షలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 174మందికి 22లక్షలు తల్లికి వందనం అందజేసినట్టు చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు రుణాలు, సబ్సిడీతో వేరుసెనగ, ఉచితంగా కందులు అందజేశామన్నారు. అనంతపురం రూరల్ మండలంలో 14కోట్లతో రోడ్ల నిర్మాణాలు, కస్తురిబా పాటశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్ట్స్ %డ% క్రాఫ్ట్ గదుల నిర్మాణం, 64మందికి 64లక్షల రూపాయల సీఎం సహాయనిధి, మహిళా సంఘాలకు 65.26 కోట్ల రుణాలు అందించామని చెప్పారు. నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందన్నారు. గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చెప్పుకోవడానికైనా ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. రానున్న నాలుగేళ్లలో పరిశ్రమలు తీసుకొచ్చి రూరల్ మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.





# వివాదాలు సద్దుమణిగిన వేళ

**- ఎట్టకేలకు మోదీ మాల్దీవుల పర్యటన**

ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 23 నుంచి 26 వరకు యూకే, మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు: పునరుద్ధరించడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేశారు. 23-24 తేదీలలో మొదట యూకేలో జరగనున్న భారత్ - బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై జరిగే చర్చల్లో మోదీ పాల్గొని.. ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25-26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు. గతేడాది జనవరిలో లక్షద్వీప్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ... సాహసాలు చేయాలనుకున్న వారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఇది ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేక మంది భారతీయులు.. ఆ దేశ టూర్ ప్లాన్లను సైతం విరమించుకున్నారు.

సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్ కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిన మాల్దీవులు.. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. అనంతరం ఆ మంత్రుల పైనా వేటు వేసింది. ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి.

## 2027 నాటికి ప్రపంచంలోనే
# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**- కేంద్ర హోంమంత్రి అమిత్ షా**



ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ..! వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 45 వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవ భూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌ను రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ.. అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. దీనికోసం మూలధన వ్యయాల పెంపు సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నన్ను బాంబుదాడిలో చంపేస్తారంట

**బెదిరింపులకు భయపడను - హాజీపూర్ ఎంపీ చిరాగ్ పాశ్వాన్**



కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను బాంబు దాడిలో చంపేందుకు విరోధులు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. బిహార్‌లోని ముంగేర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రయత్నాలతో తనను భయపెట్టలేరని అన్నారు. ఈ సందర్భంగా తన బాబాయ్ పశుపతి కుమార్ పరాస్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "బిహార్ ఫస్ట్... బిహారీ ఫస్ట్.. అని ఇస్తున్న నినాదంతో అనేక మంది ఆందోళనకు గురవుతున్నారు. ఇది వారి కుల రాజకీయాలను కుదిపేస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు వాళ్ల తీరువల్లే రాష్ట్రం వెనకబాటు, పేదరికంలో మునిగిపోయింది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అని హాజీపూర్ ఎంపీ చిరాగ్ విమర్శలు గుప్పించారు. తనను అడ్డుకునేందుకు ప్రత్యర్థులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని, పార్టీని విభజించి, ఇంటి నుంచి బయటకు పంపించారని పాశ్వాన్ గుర్తుచేశారు. అయినప్పటికీ తన ప్రయాణాన్ని అడ్డుకోలేకపోయారని చెప్పారు. ఇప్పుడు బాంబు పెట్టి తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇటువంటి ప్రయత్నాలతో భయపెట్టలేరని అన్నారు. అయితే, పాశ్వాన్‌ను చంపేస్తామంటూ ఇటీవల ఓ ఆగంతకుడు నుంచి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఇలా స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి.. త్వరలో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలోనూ ఇదే అంశంపై మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని స్థానాల్లో తమ పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందన్నారు. అయితే, వ్యక్తిగతంగానా లేక ఎన్డీయే కూటమిలో భాగంగానే అనే విషయంపై స్పష్టతనివ్వలేదు.

## భాజపాపై మోదీ చెరగని ముద్ర

**- నిబంధనలకు ప్రధానిగా కొనసాగడానికి**
**- ఆయన అతీతుడే బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే**



ప్రధాని మోదీ చరిష్మా తమ పార్టీ సంప్రదాయేతర ఓటర్లను సైతం ఆకర్షించిందని భాజపా ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మోదీ మూడోసారి ప్రధానిగా ఉన్నారు. ఆయన మా నాయకుడు కాకపోయి ఉంటే భాజపా 150 సీట్లు గెలవకపోవచ్చు. మోదీ వచ్చాకే పేదల్లో ఎక్కువ మందికి మా పార్టీపై నమ్మకం వచ్చింది. మేము నచ్చనివాళ్లు కూడా ఉన్నారు. అన్నీ అందరికీ నచ్చాలని లేదు. ఇది వాస్తవం. పార్టీకి మోదీ అవసరం. ఒక కార్యకర్తగా అది నేను నమ్ముతాను. ఆయన లేకపోతే పార్టీ ఇవాళ ఇంత బలంగా ఉండేది కాదు. ఆయన శరీరం అనుమతించినంతవరకు, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే మన లక్ష్యాన్ని చేరుకునేవరకు మోదీ అవసరం ఉంది. ఆయన చరిష్మా పార్టీ సంప్రదాయేతర ఓటర్లను ఆకట్టుకుంది. ఆయన లేకుంటే వారు భాజపాకు ఓటు వేసేవాళ్లు కాదు' అని దూబే పేర్కొన్నారు. ఈ సందర్భంగా 75 ఏళ్ల తర్వాత భాజపా నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలను దూబే తోసిపుచ్చారు. మోదీ అలా చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానిగా మోదీ వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా భాజపా ముఖచిత్రం మారిపోయిందన్నారు. పార్టీ వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో, అనేక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. పార్టీ ఉనికి లేని రాష్ట్రాల్లో కూడా తనదైన ముద్ర వేయగలిగిందన్నారు.

## ఫలవంతమైన శల్య పరీక్షలే
# భారత్, ఇజ్రాయెల్ మైత్రీబలం

**మారువేషాలు, కీలకమైన భేటీలు, తిరస్కారాలే నేపథ్యం**
**అభిషేక్ చౌదరీ పుస్తకం చెప్పిన కథనాలు**



ఇజ్రాయెల్‌కు విదేశాంగ మంత్రిగా పనిచేసిన మోషే దయాన్ మారువేషంలో భారత్‌లో పర్యటించారట. అత్యంత రహస్యంగా మారుపేరుతో అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్, విదేశాంగమంత్రి అటల్ బిహారీ వాజ్పేయితో భేటీ అయ్యారట. రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలు నెలకొల్పేందుకు ఆయన వచ్చారని, కానీ ఆ ప్రయత్నం విఫలమైందంటూ ఆనాటి సంఘటనను 'బిలీవర్స్ డైలెమా వాజపేయి అండ్ హిందూ రైట్స్ పాత్ టు పవర్' పుస్తకం వెల్లడించింది. గతంలో బెస్ట్ సెల్లర్గా నిలిచిన అభిషేక్ చౌదరీ రాసిన పుస్తకం వాజ్ పేయి: ది అసెంట్ ఆఫ్ హిందూ రైట్స్‌కు సీక్వెల్‌గా దీనిని తీసుకువచ్చారు. ఇందులో కొన్ని ముఖ్య ఘట్టాలను మీడియా కథనాలు వెల్లడించాయి. 1950లో ఇజ్రాయెల్ ను ఒకదేశంగా భారత్ గుర్తించింది. అయితే పూర్తిస్థాయి. దౌత్య సంబంధాలు మాత్రం 1902లోనే ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో 1977లో భారత్‌తో సంబంధాలను ఏర్పరచుకునేందుకు మోషే దయాన్ రహస్యంగా భారత్‌లో పర్యటించారు. ఆగస్టు 14 మధ్యాహ్నం ఆయన ఢిల్లీకి వచ్చారు. మారువేషంలో, మారుపేరుతో తన పర్యటనను కొనసాగించారు. సఫ్దర్ జంగ్ ప్రాంతంలో ఒక ప్రైవేటు ఇంట్లో ఆయనకు ఆతిథ్యం కల్పించారు. అలీనోద్యమ వ్యవస్థాపక దేశమైన భారత్‌కు అందులో భాగంకాని ఇతర దేశాల్లోనూ పలుకుబడి ఉంది. అందుకే ఈజిప్టుతో శాంతి ప్రణాళికలకు మన దేశం మద్దతును ఇజ్రాయెల్ ఆశించింది. అలాగే సుదీర్ఘకాలంగా అరబ్బులకు ఇస్తోన్న మద్దతు విషయంలోనూ మార్పు రావాలని కోరుకుంది" అని ఆ పుస్తకంలో రచయిత పేర్కొన్నారు. భారత్ అభ్యర్థన మేరకు ఈ రహస్య సమావేశం జరిగింది. దేశాయ్. వాజ్‌పేయి మినహా దీని గురించి ఎవరికీ తెలియదు. దయాన్ పర్యటన విషయం బయటకు తెలిస్తే.. తమ సంకీర్ణ ప్రభుత్వం పడిపోతుందని మొరార్జీ దేశాయ్ భావించారట, ఇజ్రాయెల్ సంబంధాలు ఏర్పరచకోవడానికి అనుకూలంగా ఉండే వాజ్‌పేయి కూడా సమావేశంలో ఇబ్బందిగా కనిపించారట. ఈ విషయాన్ని ఒక నెల తర్వాత అప్పటి దౌత్యవేత్త ఐకే గుజ్రాల్‌కు దేశాయ్. వెల్లడించారని రచయిత పేర్కొన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి నెలకొన్న తర్వాతే ఇజ్రాయెల్ దౌత్యసంబంధాలు పరిగణనలోకి తీసుకుంటామని దయాన్‌తో అప్పటి ప్రధాని తేల్చిచెప్పారు. పాలస్తీనాకు మనదేశం పూర్తి మద్దతుదారు కావడంతో.. కనీసం ఢిల్లీలో ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయాన్ని తెరవడానికి అంగీకరించలేదు. తాను అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో దయాన్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. వెళ్లిపోయేప్పుడు అతిథులు ఇచ్చిన గిఫ్ట్‌ను తీసుకోవడానికి కూడా నిరాకరించారు. పైగా భారత్ పేదరికాన్ని, మన నాయకులను తీరును ఆపహాస్యం వేస్తూ అక్కసు వెళ్లగక్కారు. ఎమర్జెన్సీ పీరియడ్ అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలు కావడంతో ఇతర పక్షాలతో కలిసి జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. 1979 వరకు 856 రోజులు అధికారంలో ఉంది. ఆ సంకీర్ణ ప్రభుత్వం అప్పటి విదేశాంగ విధానాన్ని మార్చాలనే భావించకపోవడమూ దయాన్ ప్రయత్నం విఫలం కావడానికి కారణమై ఉండొచ్చని రచయిత అభిప్రాయపడ్డారు.

# వేలానికి డైనోసార్ శిలాజం

**న్యూయార్క్‌లో రూ.263 కోట్లు పలికిన ధర**



ఓ పురాతన డైనోసార్ శిలాజాన్ని వేలంలో ఏకంగా 30.5 మిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేశాడో వ్యక్తి. అంటే భారత కరెన్సీలో దీని ధర దాదాపు రూ.263 కోట్లు. న్యూయార్క్‌లోని సోథిబే సంస్థ ఇటీవల అరుదైన వస్తువులను వేలానికి పెట్టింది. ఇందులో డైనోసార్ శిలాజం ఒకటి. దీనికి వేలం నిర్వహించగా.. 30.5 మిలియన్ డాలర్లు పలికింది. ప్రపంచంలో ఇప్పటివరకు మూడో అత్యంత విలువైన డైనోసార్ అస్థిపంజరం ఇది. గతేడాది జులైలో నిర్వహించిన వేలంలో అపెక్స్ అనే మరో డైనోసార్ శిలాజం 44.6 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.380 కోట్లు) పలికింది. అయితే, తాజాగా నిర్వహించిన వేలంలో ఆ శిలాజాన్ని ఎవరు కొన్నారన్న విషయాన్ని భద్రతా కారణాలరీత్యా సోథిబే బయట పెట్టలేదు. ఇది 150 మిలియన్ సంవత్సరాల క్రితం నాటిదని నిర్వాహకులు చెబుతున్నారు. ఇక, ఇదే వేలంలో అంగారక గ్రహంనుంచి తీసుకొచ్చిన పెద్దరాయిని కూడా వేలం వేశారు. దాన్ని కొనుగోలు చేసేందుకు కూడా చాలామంది పోటీపడ్డారు. వేలంలో ఆ రాయి ధర 5.3 మిలియన్ డాలర్లు (రూ.45 కోట్లు) పలికింది.

# సహాయ నిధుల కోతకు ఓకే

**ట్రంప్ ప్రతిపాదనకు చట్టసభల ఆమోదం**




అమెరికాలో పబ్లిక్ బ్రాడ్ క్యాస్టింగ్ కార్పొరేషన్ (సీపీబీ)కి 110 కోట్ల డాలర్లు, వివిధ దేశాలలో సహాయ కార్యక్రమాలకు 800 కోట్ల డాలర్ల కేటాయింపును రద్దుచేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన విన్నపాన్ని అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) దిగువ సభ శుక్రవారం ఆమోదించింది. ఎగువ సభ సెనెట్ గురువారమే ఆమోదం తెలిపింది. రెండు సభల్లో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ సభ్యుల అభ్యంతరాలను తోసిపుచ్చి పాలక రిపబ్లికన్లు ఆమోదముద్ర వేశారు. లాభాపేక్ష లేకుండా పనిచేసే సీపీబీ ప్రభుత్వ నిధులతో నడుస్తోంది. సీపీబీ ఈ నిధులలో మూడింట రెండు వంతులను 1500 స్థానిక రేడియో, టీవీ స్టేషన్లకు పంచుతోంది. వీటిలో అమెరికా మూలవాసుల రిజర్వేషన్ ప్రాంతాల్లోని స్టేషన్లూ ఉన్నాయి. అలాస్కాలోని రేడియో స్టేషన్ కేవలం వార్తల ప్రసారమే కాదు, సునామీ, భూకంపం, అగ్నిపర్వత విస్ఫోటనాల గురించి కూడా ముందుగా హెచ్చరిస్తోంది. నిధుల కోత వల్ల అదంతా దెబ్బతింటుంది. ఇక అమెరికా అందించే విదేశీ సహాయం శరణార్థులకు, ప్రకృతి విపత్తుల బాధితులకు ఆశ్రయం, ఆహారం, తాగునీటి సరఫరాకు, వైద్య చికిత్సలకు ఉపకరిస్తోంది. ఈ సహాయాన్ని తగ్గించడం వల్ల అమెరికా ఖాళీచేసే నాయకత్వ స్థానాన్ని చైనా భర్తీచేస్తుందని డెమోక్రాట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల మిగిలే సొమ్మును అమెరికా పౌరుల కోసం ఉపయోగిస్తామని ట్రంప్ సర్కారు చెబుతోంది.

# ఈస్ట్ హాలీవుడ్‌లో దుర్ఘటన

**దూసుకొచ్చిన వాహనం: 20మందికి గాయాలు**



గుర్తు తెలియని వాహనం వేగంగా జనాల మీదకు దూసుకురావడంతో 20మంది గాయపడిన సంఘటన ఈస్ట్ హాలీవుడ్‌లో చోటు చేసుకుంది. అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌కు చెందిన ఈస్ట్ హాలీవుడ్‌లో శనివారం ఈ ఘటన పరిసర ప్రాంతాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. అర్థరాత్రి దాటిన తర్వాత రెండు గంటల సమయంలో ఇది చోటుచేసుకున్నట్టు సమాచారం. గాయపడిన వారిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉందని స్థానిక అగ్నిమాపక విభాగం వెల్లడించింది. ప్రస్తుతం సహాయ చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది.

# రష్యా భీకరదాడి!

***- 300 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన వైనం***



కాల్పుల విరమణకు మంతనాలు సాగిస్తూనే.. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా కీవ్‌పై భీకర దాడులకు పాల్పడింది మాస్కో. 300కి పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడినట్టు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. దాడిలో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమయ్యాయన్నారు. భవనాల శిథిలాలకింద అనేకమంది ప్రజలు చిక్కుకున్నారని.. వారిని బయటకు తీసుకొచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు.

రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్ర గాయాలపాలైనట్టు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని.. ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయన్నారు. యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ.. ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు.

**కీవ్‌కు ఆయుధాలు పంపిన ఆస్ట్రేలియా**

రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు.. ఆస్ట్రేలియా ఆయుధ సహాయం చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం కీవ్‌కు ఎం1ఏ1 అబ్రమ్స్ ట్యాంకులను అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్టు ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. కీవ్‌పై మాస్కో చేస్తున్న చట్టవిరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సహాయాన్ని అందిస్తున్నట్టు తెలిపారు.

# ఇదీ పాక్ నిజరూపం!

**- హైజాకర్ల రక్షణకు ఏకంగా చట్టసవరణ**

**- ఉగ్రమూకను పోషిస్తోన్న దాయాది దేశం**



ఉగ్రమూకలను పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్ ఇప్పుడు మరో దుస్సాహసానికి ఒడిగట్టింది. ఉగ్రవాదులకు, హైజాకర్లకు ఆశ్రయం కల్పించిన వారికి మరణశిక్షను రద్దు చేసింది. ఈమేరకు ఏకంగా చట్టంలో సవరణలు చేసింది. దీనికి సంబంధించిన బిల్లుకు పాక్ సెనెట్ తాజాగా ఆమోదముద్ర వేయడం గమనార్హం. పాక్ పీనల్ కోడ్ చట్టాల ప్రకారం... హైజాకింగ్‌కు పాల్పడిన వ్యక్తికి ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం కల్పిస్తే గరిష్టంగా మరణశిక్ష ఎదుర్కొంటారు. ఇక, బహిరంగంగా మహిళపై బలప్రయోగం చేసి ఆమెను వివస్త్రను చేస్తే గతంలో ఏడేళ్ల జైలు శిక్ష ఉండేది. 1983లో జనరల్ జియా ఉల్‌హక్ పాలనలో దాన్ని మరణశిక్షగా మార్చారు. అయితే, ఈ తరహా నేరాల్లో శిక్షను తగ్గించాలని పాకిస్థాన్‌లో కొంతకాలంగా డిమాండ్లు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా క్రిమినల్ చట్ట సవరణ బిల్లు 2025ను తీసుకొచ్చారు. అందులో హైజాకర్లకు ఆశ్రయం కల్పించడం, మహిళలను బహిరంగంగా వివస్త్రను చేయడంవంటి నేరాల్లో దోషులుగా తేలిన వారికి శిక్షలను తగ్గిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఇందుకు పాక్ సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ నేరాలకు మరణశిక్షలను తొలగించి.. దాని స్థానంలో దోషులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా చట్టంలో మార్పులు చేసింది. అత్యంత తీవ్రమైన నేరాల్లో మాత్రమే మరణశిక్ష విధించేలా సవరణ బిల్లును రూపొందించింది. త్వరలోనే ఈ బిల్లు చట్టరూపం దాల్చనుంది. అయితే, దీనిపై విపక్షాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనా పాక్ ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకోలేదు.

పాకిస్థాన్ ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. ఇటీవల పహల్గాం ఉగ్రదాడితో ఇది మరోసారి బహిర్గతమైంది. భారత్‌లో పలు మారణహోమాలకు కారణమైన లష్కరే తొయ్యిబా, జైషే మహ్మద్‌వంటి ఉగ్ర ముఠాలు పాక్ గడ్డ నుంచే తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. లష్కరే అధినేతను జైల్లో పెట్టామని దాయాది చెబుతున్నప్పటికీ.. అతడికి అక్కడ రాచమర్యాదలు అందుతున్నట్టు నిఘావర్గాల సమాచారం. ఇక, జైషే చీఫ్ మసూద్ అజార్‌కు స్వయంగా పాక్ ప్రభుత్వమే పటిష్ట భద్రతను కల్పిస్తున్నట్టు ఇటీవల పలు కథనాలు వెలువడ్డాయి.

మరోవైపు, ఈ పరిణామాలపై చైనా సానుకూలంగా స్పందించడం గమనార్హం. "ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా దాన్ని మేం వ్యతిరేకిస్తాం. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు అమెరికా తీసుకుంటున్న చర్యలు హర్షణీయం. ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై దేశాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలి" అని చైనా పిలుపునిచ్చింది.

# మాతో ఆటలాడొద్దు!

**బ్రిక్స్‌పై విరుచుకుపడిన ప్రపంచ పెద్దన్న**



వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. బ్రిక్స్ కూటమిపై మరోసారి విరుచుకుపడ్డారు. అది 'చిన్న గ్రూప్' అంటూ విమర్శించిన ఆయన.. ఆ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తే గనుక 10 శాతం అదనపు సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పునరుద్ఘాటించారు.

క్రిప్టో కరెన్సీ చట్టబద్ధతకు సంబంధించిన 'జీనియస్' బిల్లుపై సంతకం చేసిన ట్రంప్.. అనంతరం వైట్ హౌస్ వద్ద మీడియాతో మాట్లాడారు. "బ్రిక్స్ అనే ఓ చిన్న గ్రూప్ ఉంది. అది చాలా వేగంగా తన ఉనికిని కోల్పోతోంది. వారిని మేం చాలా బలంగా కొట్టాం. డాలర్ ఆధిపత్యాన్ని నియంత్రించాలని వారు చూస్తున్నారు. మా కరెన్సీ ప్రమాణాన్ని అధిగమించాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే వారిపై టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించాం" అని ట్రంప్ వెల్లడించారు.

"మాతో ఆటలొద్దు. అమెరికా డాలర్‌కు గ్లోబల్ రిజర్వ్ హోదా ఉంది. దాన్ని ఎప్పటికీ కొనసాగించాల్సిన అవసరం ఉంది. డాలర్ విలువ తగ్గడాన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం. మా కరెన్సీ స్టేటస్ పడిపోతే.. దాన్ని మేం ఓటమిగానే భావిస్తాం" అని ట్రంప్ స్పష్టం చేశారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో కలిసి బ్రిక్స్ కూటమి ఏర్పడింది. తర్వాత అందులో ఇరాన్, ఇథియోపియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేసియా చేరాయి. ఈ పది దేశాలను కలిపి బ్రిక్స్ ప్లస్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ట్రంప్ ఏకపక్ష సుంకాల పెంపుపై ఈ దేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు.. బ్రిక్స్ అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే దేశాలపై 10శాతం అదనపు సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. బ్రిక్స్ దేశాల పైనా టారిఫ్‌లు ఉంటాయని ప్రకటించారు.

# రెండో వన్డేలో భారత్‌పై ఇంగ్లాండ్ మహిళలు ఘన విజయం

## - 8 వికెట్ల తేడాతో గెలుపు

- భారత బ్యాటింగ్ వైఫల్యం - పేస్ అటాక్‌కు తలొగ్గిన బ్యాటర్లు
- ఇంగ్లాండ్ ఓపెనర్లు ఆకర్షణీయ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను పూర్తిగా కంట్రోల్‌లోకి తెచ్చారు
- విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసిన ఇంగ్లాండ్
- ఇండియా బౌలింగ్‌లోనూ కనిపించని మెరుపులు



భారత్ - ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లాండ్ జట్టు అద్భుత ప్రదర్శనతో భారత్‌పై 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 1-1తో సమం చేసింది.

శనివారం వర్షం కారణంగా 29 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టు. ఇంగ్లాండ్ బౌలర్ల దాటికి నిలవలేకపోయింది. నిర్ణీత 29 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. స్మృతి మంధాన(42), దీప్తి శర్మ(30) మినహా మిగతా బ్యాటర్ల అందరూ విఫలమయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లు ముఖ్యంగా కేథరిన్ సివర్, చార్లీ డీన్, భారత బ్యాటర్లపై ఒత్తిడి తీసుకువచ్చారు. వారు ఒక్కోరు క్రమంగా తీసిన వికెట్లతో భారత ఇన్నింగ్స్‌ను కట్టడి చేశారు.

తర్వాత లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఓపెనర్లు భారత్ బౌలింగ్ దాడిని సమర్థంగా ఎదుర్కొన్నారు. డానియెల్ వ్యాట్, తమి బూమంట్ జోడీ శతక భాగస్వామ్యంతో మ్యాచ్‌ను భారత్ నుండి పూర్తిగా దూరంగా తీసుకెళ్లింది.

కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయిన ఇంగ్లాండ్, 21 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో సిరీస్ ఉత్కంఠగా మారింది. మూడో వన్డే కీలకంగా మారనుండగా, భారత్ తుది మ్యాచ్‌లో గెలిచి సిరీస్ దక్కించుకోవాలని చూస్తుంది.

# సిరాజ్‌పై ఐసీసీ కఠినంగా వ్యవహరించింది



భారత పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ఐసీసీ జరిమానా విధించటం సరైన చర్య కాదని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ అభిప్రాయపడ్డాడు. వికెట్ తీసినప్పుడు సంబరాలు విభిన్నంగా చేసుకుంటాడు. ఇంగ్లాండ్‌తో మూడో టెస్టులో బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత కాస్త దూకుడుగా వ్యవహరించినట్లు ఐసీసీ భావించింది. అందుకు తగినట్టుగానే జరిమానా విధించడంతోపాటు ఒక డీ మెరిట్ పాయింట్‌ను కేటాయించింది. దీనిపై ఇప్పటికే భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అసహనం వ్యక్తంచేశాడు. అతడు చేసిన దాంట్లో తప్పేం లేదని వ్యాఖ్యానించాడు. తాజాగా సిరాజ్‌కు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ మద్దతుగా నిలిచాడు. లార్డ్స్ టెస్టులో చాలా హైలైట్స్ ఉన్నాయి. అందులో క్రాలీ విషయంలో భారత జట్టు వ్యవహరించిన తీరు ఒకటి. ఇంగ్లాండ్ ఓపెనర్లు 90 సెకన్లు ఆలస్యంగా బ్యాటింగ్ ప్రారంభించారు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి రావడానికే కాస్త సమయం తీసుకున్నారు. దీనిపై భారత బృందం ప్రశ్నించింది. అక్కడినుంచి మ్యాచ్‌లో వేడి మొదలయింది. ఆ తర్వాత సిరాజ్ వికెట్ తీసిన ప్పుడు సంబరాలు కొంచెం అతిగా చేశాడు. అయితే, ఐసీసీ జరిమానా విధించ కుండా ఉండాల్సింది. బెన్ డకెట్ వికెట్ తీసిన ఆనందంలో సిరాజ్ కాస్త అతనికి దగ్గరగా వెళ్లాడు. కానీ, డకెట్ ముఖం మీద ముఖం పెట్టి అరుస్తూ సెలబ్రేషన్స్ చేసుకోలేదు. అలాగే కావాలనే భుజం తాకినట్లు అనిపించలేదు. మ్యాచ్ అంటే భావోద్వేగాలతో కూడి ఉంటుంది. 22 మంది రోబోలతో మ్యాచ్ ఆడలేం కదా. నాకు ఇలాంటి టెన్షన్ మ్యాచులంటే చాలా ఇష్టం" అని నాజర్ వెల్లడించాడు.

ఇటా ఉంటే లార్డ్స్ టెస్టు ఐదోరోజు చివరి వికెట్‌గా సిరాజ్ ఔటైనప్పుడు ఇంగ్లాండ్ ప్లేయర్లు ఓదార్చిన తీరు ఆకట్టుకుంది. జాక్ క్రాలీ ముందుగా వచ్చి భుజం తట్టాడు. అలాగే జో రూట్ కూడా చేతులేసి ఊరడించాడు. ఇంగ్లాండ్ బౌలర్ల ముందు తేలిగ్గా తలొగ్గకుండా చేసిన పోరాటం భారత అభిమానులకు ఎంతో సంతోషం కలిగించింది.

# ఇప్పటి వరకు డగౌట్‌కే పరిమితం...

## ఇకనైనా అవకాశం వస్తుందా?

ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే మూడు టెస్ట్‌లు పూర్తయ్యాయి. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనయినా తమకు అవకాశం వస్తే.. సత్తా చాటేందుకు ఇప్పటి వరకు డకౌట్‌కే పరిమితమైన ఆటగాళ్లు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో 1-2 తో వెనకబడిన టీమ్ ఇండియా.. మాంచెస్టర్‌లో జరిగే కీలకమైన నాలుగో టెస్టుకు సిద్ధమవుతోంది. చావో రేవో లాంటి ఈ మ్యాచ్‌లో గెలుపు భారత్‌కు అత్యవసరం. ఈ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సేన జట్టులో ఎలాంటి మార్పులతో ముందుకువస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకూ తుది జట్టులో చోటుదక్కని వారు ఈ మ్యాచ్ లోనైనా అవకాశం వస్తుందా అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

మాంచెస్టర్ వేదికగా ఈ నెల 23 నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. అయితే.. తుది జట్టులో ఇప్పటివరకూ చోటు దక్కని వారిలో అభిమన్యు ఈశ్వరన్, అర్షదీప్ సింగ్, ధ్రువ్ జురేల్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు. గత మూడు మ్యాచ్‌ల్లోనూ డగౌట్‌కే పరిమితమైన వీరిలో ఎవరికి తుది జట్టులో అవకాశం వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వీరిలో టెస్టుల్లో అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్, అర్షదీప్ సింగ్ ఎదురుచూస్తున్నారు.

సాయి సుదర్శన్ ఒక్క టెస్టు ఆడాడు. కానీ వన్ డౌన్‌లో వచ్చిన సుదర్శన్ అందులో విఫలం కావడంతో అతడిపై వేటుపడింది. మొదటి మ్యాచ్‌లో మిడిలార్డర్లో వచ్చిన కరుణ్ నాయర్‌ను తరువాతి రెండు మ్యాచ్‌ల్లో వన్‌డౌన్‌లో ఆడించారు. కానీ, అతడూ పెద్దగా ఆకట్టుకుంది లేదు. దీంతో కీలకమైన నాలుగో మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టడం ఖాయంగానే కనిపిస్తోంది. మరి అతడి స్థానంలో సాయి సుదర్శన్‌కు మళ్లీ అవకాశం కల్పిస్తారా.. లేక అభిమన్యు ఈశ్వరన్‌కు తొలి మ్యాచ్ ఆడే అవకాశం కల్పిస్తారా చూడాలి.

ఇక లార్డ్స్ టెస్టులో కీపింగ్ చేస్తూ గాయపడిన పంత్.. నాలుగో మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా అనేది ఇంకా తెలియరాలేదు. ఒకవేళ పంత్ ఫిట్‌గా లేకపోతే.. అతడి స్థానంలో ధ్రువ్ జురేల్‌కు అవకాశం రావటం ఖాయం. ఇప్పటికే మూడో టెస్టులో పంత్ లేని సమయంలో కీపింగ్ బాధ్యతలను జురేల్ చేపట్టిన విషయం తెలిసిందే.

ఇక టెస్టుల్లో అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్న అర్షదీప్ సింగ్‌కు నాలుగో మ్యాచ్‌లోనైనా అవకాశం వస్తుందా అనేది అనుమానమే. టీమ్ ఇండియాకు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో బుమ్రాను పక్కన పెడతారా..? అనేది తెలియాల్సి ఉంది. వర్క్ లోడ్ కారణంగా బుమ్రాకి విశ్రాంతి ఇచ్చి అర్షదీప్ సింగ్‌ను ఆడించే అవకాశం లేకపోలేదు. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే.. సిరీస్ రేసులో టీమ్ ఇండియా ఉంటుంది. ఓడితే ఇక అంతే. సిరీస్ ఇంగ్లాండ్ వశమవుతుంది. మరి ఇలాంటి మ్యాచ్‌లో బుమ్రాను పక్కన పెడతారా? అంటే చెప్పలేని పరిస్థితి.

ఇక డగౌట్‌కు పరిమితమైన మరో ఆటగాడు స్పెషలిస్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్. ఇంగ్లాండ్‌లోని పరిస్థితుల్లో స్పిన్నర్లకు పిచ్‌ల నుండి పెద్దగా సహకారం ఉండదన్న విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఒక స్పిన్ ఆల్‌రౌండర్ జడేజాతో బరిలోకి దిగిన టీమ్ ఇండియా, రెండు, మూడో మ్యాచ్‌ల్లో మరో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కూ అవకాశం ఇచ్చింది. మరి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో మ్యాచ్‌లో పిచ్ ఫ్లాట్ గా ఉండటంతో ఆఖరి మూడు రోజులు స్పిన్‌కు అనుకూలంగా మారనుంది.. దీంతో కుల్దీప్ కీలకపాత్ర పోషించే అవకాశం లేకపోలేదు. అతడిని తుది జట్టులోకి తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. మరి జట్టు యాజమాన్యం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# ది హండ్రెడ్‌లో ఐపీఎల్ ఫ్రాంచైజీల పెట్టుబడులు

భారత్‌లో ఐపీఎల్ టోర్నీలా... ఇంగ్లాండ్‌లో 'ది హండ్రెడ్' లీగ్ క్రికెట్‌కు క్రేజ్ ఎక్కువ. టీమిండియా మినహా మిగతా దేశాల క్రికెటర్లు ఆ లీగ్ లో ఆడతారు. ఇప్పుడు అక్కడికీ ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్లు ప్రవేశించారు. 'ది హండ్రెడ్' లోని ఎనిమిది జట్లలో నాలుగింట్లో పెట్టుబడులు పెట్టారు. ముంబయి ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలు.. 'ది హండ్రెడ్' లీగ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు రంగంలోకి దిగాయి. ఈ ప్రాసెస్ మొత్తం ఆగస్ట్ 5 నాటికి పూర్తి చేయాలని, మొత్తం 520 మిలియన్ పౌండ్లు ఆదాయం రాబట్టాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఈ ఆదాయంలో కొంతభాగం ఇంగ్లాండ్‌లోని కౌంటీ క్లబ్‌లకు నిధుల రూపంలో వెళ్తాయి.

'ది హండ్రెడ్'లో ఐపీఎల్ ఫ్రాంచైజీలు పెట్టుబడి పెట్టడంపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ స్పందించాడు. ది హండ్రెడ్ టోర్నీకి వచ్చే సంపద 18 ఫస్ట్ క్లాస్ కౌంటీల రాత మార్చే అవకాశం ఉంది. ఇలాంటప్పుడే కౌంటీలు పారదర్శకంగా ఉండాలని కోరుకుంటున్నా. ఒకరికొకరు సహకరించుకోవాలి. ది హండ్రెడ్ ఇన్వెస్టర్ల వల్ల కౌంటీ




క్రికెట్‌కు చాలా ఉపయోగం. ఈ లీగ్ నాణ్యమైన ఆటగాళ్లను తయారుచేయగలదు. అదే విధంగా మన ప్లేయర్లు ఐపీఎల్‌కు వెళతారు. అక్కడ మంచి కోచ్‌లతో కలిసి పనిచేస్తారు. ఐపీఎల్‌ను కదిలించడం చాలా కష్టం. ఇంకా విస్తరిస్తుందే తప్ప వెనకడుగు వేయదని వాన్ అభిప్రాయపడ్డాడు.

దీనిపై వార్విక్‌షైర్ కౌంటీ క్లబ్ సీఈవో స్పందస్తూ... ఇంగ్లాండ్‌లో సర్రే, లాంక్‌షైర్, వార్విక్‌షైర్ అతిపెద్ద కౌంటీ క్లబ్‌లు. 2023లో మొత్తం 18 ఫస్ట్ క్లాస్ కౌంటీల్లో ఇవి 44 శాతం రెవెన్యూను జనరేట్ చేశాయి. నార్తాంప్టన్ షైర్, లీసెస్టర్షైర్, డెర్బీ షైర్.. ఇలాంటి క్లబ్‌లకు ఇంకా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నుంచి నిధులు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ది హండ్రెడ్లోకి భారీగా పెట్టుబడులు వచ్చినా.. భవిష్యత్తులో చిన్న క్లబ్‌లు కూడా రెవెన్యూ సృష్టిపై దృష్టి సారించాలని సూచించాడు. ఇది కేవలం ది హండ్రెడ్‌లోని 8 ఫ్రాంచైజీలకు మాత్రమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా క్రికెటర్లకు ప్రయోజనం. క్లబ్‌లు తమకు అందే నిధులతో క్రికెట్ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి. అభిమానులను ఆకర్షించాలి. భవిష్యత్తులో రెవెన్యూ మార్గాలను సృష్టించుకోవాలి. ఐపీఎల్ నుంచి మనం చాలా నేర్చుకొనే అవకాశం ఉందని స్టువర్ట్ వెల్లడించారు.

## సన్ ఆఫ్ సర్దార్ -2 వాయిదా



తెలుగులో విజయవంతమైన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్ బాలీవుడ్‌లో ఘన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా వస్తున్న తాజా చిత్రమే 'సన్ ఆఫ్ సర్దార్ 2'. అజయ్ దేవగణ్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల మూవీ విడుదల వాయిదా వేస్తున్నట్టు చిత్ర బృందం తెలిపింది. ఒక వారం ఆలస్యంగా ఆగస్టు 1న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. విజయ్ కుమార్ అరోరా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ తో పాటు, పాటలు కూడా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నాయి.



# ముందురోజే పెయిడ్ ప్రీమియర్

### వీరమల్లు టికెట్ ధరల పెంపునకు సర్కారు ఓకే

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా వస్తోన్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా దర్శకులు క్రిష్, జ్యోతికృష్ణ తెరకెక్కించిన చిత్రాన్ని ఏఎం రత్నం నిర్మించారు. సినిమా జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది. సినిమా విడుదలైన మొదటి రెండువారాలు రేట్లు పెంచేందుకు అనుమతివ్వాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరగా, కేవలం మొదటి 10 రోజులకే ప్రభుత్వం అవకాశమిచ్చింది. అంటే జులై 24నుంచి ఆగస్టు 2 వరకూ పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉంటాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో లోయర్ క్లాస్‌పై రూ.100 (జీఎస్టీతో కలిపి), అప్పర్ క్లాస్‌పై రూ.150 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే వెసులుబాటు కల్పించగా, మల్టీప్లెక్స్‌లో రూ.200 (జీఎస్టీతో కలిపి) వరకూ పెంచేందుకు అనుమతిచ్చింది. అలాగే విడుదలకు ముందు రోజైన జులై 23న (బుధవారం) రాత్రి 9గంటల పెయిడ్ ప్రీమియర్‌కు కూడా పచ్చజెండా ఊపింది. ఈ టికెట్ ధర రూ.600 (జీఎస్టీ అదనం)గా నిర్ణయించారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో మాత్రమే షోకు అనుమతి ఉంది. సినిమా విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతోపాటు, పోలీస్ శాఖకు కూడా మార్గనిర్దేశం చేసింది.

మరోవైపు తెలంగాణలో టికెట్ ధరలను పెంచాలని కోరుతూ నిర్మాత ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దీనిపైనా త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చారిత్రక ప్రాధాన్యమున్న సినిమా కావడంతో అనుమతి లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బెనిఫిట్ షోల విషయంలోనూ స్పష్టత వచ్చినట్టు తెలుస్తోంది. తెల్లవారుజామున 4 గంటల షోతోపాటు, విడుదలకు ఒకరోజు ముందు ఇక్కడా షో వేసే అవకాశముంది.

## ఒక్కరోజులోనే ఓటీటీకి -మై బేబీ

ఇటీవలి కాలంలో కొత్త చిత్రాలు థియేటర్స్ నుంచి ఓటీటీకి రావడానికి ఎక్కువ టైం తీసుకోవట్లేదు. వారంనుంచి మూడు వారాల గ్యాప్‌లోనే ఓటీటీ స్ట్రీమింగ్‌కు వచ్చేస్తున్నాయి. నిన్న థియేటర్స్‌లో విడుదలైన సినిమా నేడు ఓటీటీలో ప్రత్యక్షమై.. ఔరా! అనిపించింది. అదే -మై బేబీ. టాలెంటెడ్ నటుడు అథర్వ నటించిన డీఎన్ఏ సినిమా తమిళ్‌లో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. జూలై 18న "మై బేబీ" పేరిట మేకర్స్ తెలుగులో విడుదల చేశారు. ఆ సినిమా ఇపుడు ఓటీటీలో అదీ తెలుగులో స్ట్రీమింగ్ అవుతోంది. హాట్‌స్టార్ ఈ సినిమా హక్కులు సొంతం చేసుకుని.. ఒరిజినల్ తమిళ్, డబ్బింగ్ భాషలైన తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ స్ట్రీమింగ్‌కి ఇచ్చేసింది. ఈ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్‌ని థియేటర్స్‌లో మిస్సైతే.. ఇప్పుడు ఓటీటీలో చూసేయొచ్చు. నెల్సన్ వెంకటేషన్ దర్శకత్వం వహించిన చిత్రాన్ని తెలుగులో సురేష్ కొండేటి విడుదల చేశారు.



## ఇప్పటికీ అర్థంకానిదదే!



సినిమా ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉంటాడు నిర్మాత నాగవంశీ. ఆయన నిర్మించిన 'కింగ్‌డమ్' -జులై 31న ఆడియన్స్ ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగవంశీ మహేశ్ హీరోగా వచ్చిన 'గుంటూరు కారం' గురించి ప్రస్తావించారు. "మనకంతా తెలుసు అనుకుంటే అప్పటితో కెరీర్ ముగిసినట్లే. ఇండస్ట్రీలోని వారికి ప్రతి శుక్రవారం ఓ సర్ప్రైజ్ ఉంటుంది. అది మన సినిమా అయినా.. వేరే వాళ్ల సినిమా అయినా ఏదో ఒకటి నేర్పుతుంది. ఈమధ్య కాలంలో 'లక్కీ భాస్కర్' నేను అనుకున్నంత రెవెన్యూ చేయలేకపోయింది. అది నాకు ఒకరకంగా సర్‌ప్రైజే. అలాగే 'గుంటూరు కారం'ని మొదటి రెండు రోజుల్లో బాగా ట్రోల్ చేశారు. అంత ట్రోలింగ్ ఎందుకు చేశారో నాకు అర్థం కావట్లేదు. ఆ సినిమాను మేం ఎక్కువగా ప్రేమించామేమో తెలియదు. తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యాక ఎక్కడా కూడా ఆ చిత్రం బాలేదని టాక్ రాలేదు. అందులో ట్రోల్ చేయాల్సినంత స్టఫ్ ఏముందో నాకు అర్థం కాలేదు. గత రెండేళ్లలో ఈ రెండు సినిమాలే నాకు సర్‌ప్రైజులు ఇచ్చాయి" అన్నారు. "కుబేర" తమిళ సినిమాలాగా ఉందన్నారు. విభిన్నమైన జానర్లో వచ్చింది. ఆ సినిమా తమిళంలోకంటే తెలుగులోనే ఎక్కువ ఆదరణను సొంతం చేసుకుంది. అందుకే ఇండస్ట్రీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు" అని నాగవంశీ తెలిపారు.



## నేనైతే ఊహించని అదృష్టమే

బాలీవుడ్‌లో భారీ బడ్జెట్‌తో వస్తోన్న ఐతిహాసిక చిత్రం -రామాయణ. నితేశ్ తివారీ తెరకెక్కిస్తోన్న సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్ స్వరాలు అందిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టుకు సంగీతం సమకూరుస్తున్న వారిలో ఏఆర్ రెహమాన్ సైతం భాగస్వామి. దీనిపైనే రెహమాన్ స్పందిస్తూ.. "ఇంత పెద్ద ప్రాజెక్టు, ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనైతే ఊహించలేదు. రామాయణం మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్టుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్లు వర్క్ చేశాం. మన సంస్కృతిపై జిమ్మర్‌కు ఎంతో గౌరవం. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్టర్న్ స్టైల్లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుంది" అన్నారు. హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం సమకూర్చారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు.

## సెల్‌ఫోన్‌కు బానిసైతే...

వైవిధ్యం, వాస్తవికతకు దగ్గరగా ఉండే కథలతో ప్రయోగాలు చేస్తుంటారు మలయాళ దర్శకులు. రేవతి ఎస్ వర్మ దర్శకత్వంలో రూపొందిన అలాంటి చిత్రమే 'ఈ వలయం'. జూన్ 13న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ అక్కడ విమర్శకులను సైతం మెప్పించింది. నిజ జీవితానికి దగ్గరగా ఉన్న కథతో ప్రేక్షకులను ఆలోచింపజేస్తూ ఆకట్టుకుంటోంది. సాధారణ ప్రేక్షకులతోపాటు పాఠశాల, కళాశాల విద్యార్థులు కూడా ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు అతిగా వినియోగిస్తే.. ఎదురయ్యే ఇబ్బందులను సినిమా కళ్లకు కట్టింది. సెల్‌ఫోన్‌కు బానిసైన టీనేజ్ అమ్మాయి ఎదుర్కొన్నే ఇబ్బందులే ఇతివృత్తంగా 'ఈ వలయం' సాగుతుంది. మత్తుపదార్థాలకు అలవాటు పడితే ఎంత ప్రమాదమో.. సెల్‌ఫోన్ అతి వినియోగం అంతేప్రమాదమంటూ ఆద్యంతం అలరించేలా కథ, కథనాలను తీర్చిదిద్దారు. సెల్‌ఫోన్ లేకుండా క్షణం కూడా గడపలేని టీనేజర్ పాత్రలో యాష్మీ ఉష ఒదిగిపోయారు. ఆమె తండ్రి పాత్రలో ప్రముఖ నటుడు, స్క్రీన్ రైటర్.. రెంజీ పణిక్కర్, తల్లి పాత్రలో డా.ముత్తుమణి సోమసుందరన్ జీవించారు. మొబైల్ వినియోగానికి అలవాటు పడిన వ్యక్తి అది అందుబాటులో లేకపోతేఎలాంటి ఒత్తిడికి గురవుతాడు..? అతడు/ ఆమెలో కలిగే భయాందోళన అయిన నోమోఫోబియాను హైలైట్ చేశారు. డిజిటల్ అలవాట్లు ఎంత ప్రమాదకరమో తెలియజెప్పేలా యువత, విద్యార్థుల్లో చైతన్యం కల్పించే ప్రయత్నాన్ని చిత్ర బృందం చేసింది. సామాజిక స్పృహతో తీసిన ఈ సినిమాకు వినోద పన్ను నుంచి కూడా కేరళ ప్రభుత్వం మినహాయింపునిచ్చింది.

